Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 140 విశాఖపట్నం, 12 మార్చి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నేటి నుండి అమల్లోకి 'సీఏఏ'.. నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం



దిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'పౌరసత్వ సవరణ చట్టం-2019' అమల్లోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. 2019 డిసెంబర్‌లో ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య సీఏఏ చట్టం-2019 పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనికి రాష్ట్రపతి సమ్మతి కూడా లభించింది. కానీ, పూర్తి నిబంధనలపై సందిగ్ధత నెలకొనడంతో ఈ చట్టం అమలు కార్యరూపం దాల్చలేదు. లోక్‌సభ ఎన్నికల ముందే దీన్ని అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల పలుమార్లు స్పష్టం చేసిన నేపథ్యంలో తాజాగా నోటిఫికేషన్ జారీ అయింది.

దీనిప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం పౌరసత్వాన్ని ఇచ్చేందుకు ఈ నిబంధనల్ని కేంద్రం రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి. ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది. తాజాగా కేంద్రం నిబంధనలు నోటిఫై చేయడంతో అమలులోకి వచ్చినట్లైంది.

సీఏఏ నిబంధనల్ని కేంద్రం నోటిఫై చేయడంతో దిల్లీలోని పలు చోట్ల భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈశాన్య దిల్లీలోని షాహీన్‌బాగ్, జామియా, ఇతర సున్నిత ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

(మిగతా 2లో)

## నైపుణ్యాలు, సామర్థ్యాలను నిత్యం రీబూట్ చేసుకోవాలి : ఏయూ వీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నైపుణ్యాలు, సామర్థ్యాలను యువత నిత్యం రీబూట్ చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రీబూట్ 2కె24 సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రగతికి ఫుల్‌స్టాప్ పెట్టుకోవద్దన్నారు. ఇంటర్‌లో మంచి మార్కులు, ఎంసెట్‌లో మంచి ర్యాంక్, మంచి కళాశాలలో ప్రవేశం, మంచి ఉద్యోగం, మంచి ప్యాకేజీ, ఇన్నోవేషన్, సొంతంగా సంస్థలు స్థాపించడం ఇలా జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునే ప్రయత్నం జరగాలన్నారు. చదువుతోపాటు సహపాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునే సమయంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవడం, రీబూట్ కావడం ఎంతో అవసరమన్నారు. రానున్న ఏడాది కాలానికి మనం ప్రణాళికను నేటినుంచి సిద్ధం చేసుకుంటూ పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాలానుగుణంగా మన గమ్యం దిశను, ప్రమాళికలను మార్చుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత చేసే అద్భుతాలకోసం దేశం ఎదురుచూస్తోందన్నారు. అమెరికా, చైనా దేశాలలో యువత తక్కువగా ఉన్నారని, భారత్‌కి యువతే పెద్ద సంపదగా నిలుస్తారన్నారు. నేటి తరం యువత సినిమా నటులను ఆరాధించడం ఎక్కువగా జరుగుతోందని, ఇది సరికాదన్నారు. వారు

(మిగతా 2లో)

## ఆధునీకరించిన శివాజీ పార్కును ప్రారంభించిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పనే ధ్యేయంగా విశాఖ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె 3 వ జోన్ వార్డు పరిధిలోని శివాజీ పార్క్ ఆధునీకరణ కొరకు సుమారు రూ. 1.53 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన శివాజీ పార్కును పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ గేదెల లావణ్యతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు అహ్లాదం కొరకు విశాఖ నగరం లో పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. శివాజీ పార్కు సుమారు 1.53 కోట్ల రూపాయలతో వాటర్ ఫౌంటైన్ లు, మోడరన్ లైటింగ్, ఎంట్రన్స్ బీటీ రోడ్లు, ఎలివేషన్,

(మిగతా 2లో)

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చ తప్పక పాటించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చ తప్పక పాటించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉందని అన్నారు. నోటిఫికేషన్ జారీ అయిన క్షణం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి అధికారి గుర్తించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జేసీ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన వెంటనే తమ కార్యాలయా ల్లో, ప్రాంగణాల్లో గల వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తుల ఫొటోలను తొలగించాలని చెప్పారు. అలాగే విగ్రహాలను మూసి వేయాలని వివరించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల ప్రవర్తన నియమావళి లోకి వస్తారని, ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.

ఎన్నికలకు సంబంధించి ఉద్యోగుల వివరాలతో పాటు ఎపిక్ కార్డు నెంబర్లను అందించాలని రెండు వారాల క్రితమే జిల్లా అధికారులను కోరడం జరిగిందన్నారు. అయితే జిల్లాలో 15వేల మందికి గాను 1500 మంది ఉద్యోగులు మాత్రమే ఎపిక్ నెంబర్లను అందించారని పోలింగ్ పర్సనల్ మేనేజ్ మెంట్ తెలిపిందన్నారు. ఇప్పటివరకు ఎపిక్ కార్డు నెంబర్లను ఇవ్వని వారందరూ మంగళవారంలోగా ఆన్లైన్ చేయాలని జిల్లా అధికారులను జేసీ ఆదేశించారు.

జిల్లా

(మిగతా 2లో)

## పీఐబీ రీజనల్ ఏడీజీగా రాజేందర్ చౌదరి



**విజయవాడ, (పీఐబీ):** సీనియర్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఆఫీసర్ రాజేందర్ చౌదరి పత్రికా సమాచార కార్యాలయం మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అదనపు డైరెక్టర్ జనరల్ (ప్రాంతీయం)గా బాధ్యతలు స్వీకరించారు.

భారతదేశానికి సంబంధించిన వార్తాపత్రికల రిజిస్ట్రార్గా, అదనపు ప్రెస్ రిజిస్ట్రార్ కూడా ఆయన వ్యవహరిస్తారు

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి శ్రీ రాజేందర్ చౌదరి ఈ రోజు విజయవాడలోని ఓ/ఓ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో ఆంధ్రప్రదేశ్ అదనపు డైరెక్టర్ జనరల్ (ప్రాంతీయం)గా బాధ్యతలు స్వీకరించారు.

రాజేందర్ చౌదరి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ 1997 బ్యాచ్ కి చెందినవారు. ఆయన ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖలో కూడా వివిధ హోదాల్లో పని చేశారు.

మునుపు రెండు మంత్రిత్వ శాఖల్లో పని చేసే సమయంలో శ్రీ రాజేందర్ మీడియా మరియు కమ్యూనికేషన్స్‌నూ కీలక పదవులను చేపట్టారు. అలాగే రెండు మంత్రిత్వ శాఖలకు భారత ప్రభుత్వ ఐఈసి కంటెంట్ న్ను రూపొందించడంలో ఆయన పాత్ర చాలా కీలకం అని చెప్పచ్చు.

రాజేందర్ గొప్ప కమ్యూనికేటర్ మరియు మాస్ స్కిల్లో మీడియా ప్లానింగ్ మరియు సమర్థవంతమైన కమ్యూనికేషన్ టెక్నికీలలో ప్రత్యేకత కలిగి ఉన్నారు. అనగా పాన్-రీజియన్ మరియు పాన్-ఇండియా కమ్యూనికేషన్స్ వంటి విభాగాల్లో ఆయన దిట్ట అని చెప్పచ్చు. ఆయన

(మిగతా 2లో)

## పిఠాపురం కోలనీకి ఆదర్శ కార్పొరేటర్ : మూర్తియాదవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ మహానగర పాలకసంస్థ పరిధిలో పిఠాపురం కోలనీ మెయిన్‌రోడ్డుపై అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సోమవారం సంతను కార్పొరేటర్ మూర్తియాదవ్ చొరవ తీసుకొని విశాఖ సమాచారమ్ కార్యాలయం ఎదురుగా గల గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో ఏర్పాటు చేయించారు. ఇంతుకుముందే ఈ ప్రాంతాన్ని వాకింగ్ ట్రాక్‌తో సహా పరిశుభ్రం చేయించి ఉంచిన కారణంగా ఇక్కడ వారాంతపు సంతకు అనుకూలమైన ప్రదేశంగా దీనిని గుర్తించి జీవీఎంసీ ప్రత్యేకంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు, వర్తకులకు సౌకర్యం కల్పించింది.

మూర్తియాదవ్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పిఠాపురం కోలనీ మెయిన్‌రోడ్డులో గల బడ్డీలను, దుకాణాలను తొలగించి కోలనీకి పరిశుభ్రతాపూర్వకమైన కళను చేకూర్చడంతో మెయిన్‌రోడ్డు విశాలంగా ఉండటంతో ఆయనకు ప్రజల నుండి విశేషమైన అభినందనలు లభిస్తున్నాయి.



(మొదటి పేజీ తరువాయిలు)

## నేటి నుండి అమల్లోకి 'సీఏఏ'.. నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం

పోలీసులతో పాటు పారా మిలటరీ బలగాలను కొన్ని చోట్ల మోహరించారు. సీఏఏ, ఎన్ఆర్‌సీకి వ్యతిరేక ఆందోళనల్లో 2020లో ఢిల్లీలో మతపరమైన ఘర్షణలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే.

ఢిల్లీలోని ఈశాన్య ప్రాంతంలో ప్రతి సామాన్యుడి భద్రత తమ బాధ్యత అని డీసీపీ జోయ్ టిర్కీ అన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో పౌరుల భద్రత కోసం పోలీసు సిబ్బంది, పారామిలటరీ బలగాల ద్వారా పెట్రోలింగ్, చెకింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. పారామిలటరీ బలగాలతో కలిసి రాత్రిపూట నిఘాను ముమ్మరం చేస్తామన్నారు. శాంతిభద్రతలను ఉల్లంఘించేలా ఎవరినీ అనుమతించబోమన్నారు.

## నైపుణ్యాలు, సామర్థ్యాలను నిత్యం రీబూట్ చేసుకోవాలి : ఏయూ వీసీ

కేవలం మనకి ఆహ్లాదాన్ని పంచే నటులనే విషయం మరువరాదన్నారు. నిజమైన రోల్ మోడల్స్‌గా మన తల్లిదండ్రులు నిలుస్తారన్నారు. నేడు ఉపాధి అవకాశాలలో తీవ్రమైన పోటీ పెరగడం జరుగుతోందని, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే విధంగా యువత నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి శాస్త్ర సంబంధమైన జ్ఞానాన్ని పెంచుకోవడ,ం వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడం, స్వీయ ప్రేరణతో ముందుకు సాగడం అవసరమన్నారు.

మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతిభకు కొదవలేదన్నారు. అద్భుత విజయాలను విద్యార్థులు సాధిస్తున్నారన్నారు. కళాశాలలో 90 శాతం మందికిపైగా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించారన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఒక మార్గదర్శిగా నిలుస్తూ, స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి.

## ఆధునీకరించిన శివాజీ పార్కును ప్రారంభించిన నగర మేయర్

ఓపెన్ యాంపీ థియేటర్, మరుగుదొడ్లు ఆధునీకరణ, సెంట్రల్ ప్లాజా, శివాజీ విగ్రహం తో పాటు పలు ఫౌంటైన్ లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దామని, ప్రతి వార్డులో ప్రజలు ఆహ్లాదం కొరకు పార్కులను జివిఎంసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూ.చ తప్పక పాటించాలి

కార్యాలయాల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్, ఆప్కాస్, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను తమకు అందజేయాలని జిల్లా అధికారులను జేసీ ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల్లో వీరి సేవలను కూడా వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున రెండు రోజుల్లోగా సిబ్బంది వివరాలు అందించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, డిఎల్డిఓ ఆర్.పూర్ణిమాదేవి,జీవియంసి, పోలీస్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీఐబీ రీజనల్ ఏడీజీగా రాజేందర్ చౌదరి

"జుగో గ్రాహక్ జుగో" అనే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రచారానికి సైతం నాయకత్వం వహించారు. దీని కోసం ఆయన వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖలో పని చేసే సమయంలో అందుకున్న విజయానికిగానూ చక్కని ప్రశంసలు సైతం అందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడిజ)గా బాధ్యతలు చేపట్టడానికి ముందు శ్రీ రాజేందర్ గారు భువనేశ్వర్ ప్రధాన కార్యాలయంలో ఉత్తర ప్రాంతానికి ఏడిజగా పని చేశారు. అలాగే ఉత్తరాది రాష్ట్రాలైన చండిగఢ్, జమ్మూ అండ్ కాశ్మీర్ మరియు లడఖ్.. వంటి వాటిని కవర్ చేస్తూ తూర్పు ప్రాంతపు ఏడిజగానూ పని చేశారు.

ప్రాంతాయ ఏడిజగా ఆయన ఆయా ప్రాంతాల్లోని భారత ప్రభుత్వ మీడియా కార్యాలయాలన్నింటికి అధిపతిగా వ్యవహరిస్తారు. ఆలాగే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాంతంలో సంస్థ చేపట్టే అన్ని కమ్యూనికేషన్స్ పనుల్లోనూ నేరుగా ఆయన పాల్గొంటారు.

రాజేందర్ చౌదరి అడిషనల్ ప్రెస్ రిజిస్ట్రార్ హోదాలో రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియాకు నాయకత్వం వహిస్తారు.

# 'సత్యం' దర్శకుడు సూర్యకిరణ్ కన్నుమూత



చెన్నై: తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. నటుడు, దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూశారు. గత కొద్ది రోజులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. తెలుగులో సుమంత్ హీరోగా నటించిన 'సత్యం'తో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ మూవీ ఇద్దరి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. సూర్యకిరణ్ 'మాస్టర్' సురేష్ పేరుతో 200లకు పైగా చిత్రాల్లో బాల నటుడిగా చేశారు. ఆ తర్వాత సహాయ నటుడిగానూ పలు చిత్రాల్లో కనిపించారు.బాలనటుడిగా, సహాయ నటుడిగా నటించారు. 'సత్యం' తర్వాత 'ధన 51', 'బ్రహ్మాస్త్రం', 'రాజు భాయ్', 'చాప్టర్-6' చిత్రాలకు దర్శకత్వం వహించారు. బిగ్‌బాస్‌సీజన్-4లోనూ కంటెస్టెంట్‌గా పోటీపడ్డారు. సూర్యకిరణ్ టి.ఎస్.మణి, రాధాలకు చెన్నైలో జన్మించారు. వీరి స్వస్థలం కేరళలోని తిరువనంతపురం. సూర్య కిరణ్ సోదరి సుజిత కూడా నటే. తమిళ, తెలుగు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తున్నారు. కథానాయిక కల్యాణిని సూర్యకిరణ్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడిపోయారు.

# వద్దిపర్తి పద్మాకర్‌కి ఘన సన్మానం



త్రిభాషా మహాసహస్రావధాని వద్దిపర్తి పద్మాకర్‌కు సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ మరియు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే ఆధ్యాత్మిక శాస్త్రవేత్త అవార్డును ఈరోజు ఇక్కడ అందించారు.

సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ తరపున పద్మాకర్‌కు స్పిరిచ్యువల్ సైంటిస్ట్ అవార్డును ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ నరసింహారావు అందజేశారు.

ఈ సందర్భంగా పద్మాకర్ మాట్లాడుతూ.. నేటి సంఘర్షణలతో కూడిన సమాజాన్ని ఎదుర్కోవాలంటే యువత ఆధ్యాత్మిక జీవన విధానాన్ని అనుసరించాలన్నారు.

సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ పద్మాకర్ తన ఉపన్యాసాలు మరియు సాహిత్యం ద్వారా ఆధ్యాత్మిక మేధస్సును పెంపొందించడానికి దోహదపడ్డారని అన్నారు.

దృఢ మనస్తత్వం కలిగిన యువశక్తిని నిర్మించడంలో కేంద్రం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

ప్రొఫెసర్ నరసింహారావు మాట్లాడుతూ నేటి కాలానికి ఆధ్యాత్మిక మేధస్సు అవసరమన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ రచించిన "హనుమంతుని నరసింహ తత్త్వం" (సింహానుజధోగ్ని) పుస్తకాన్ని డాక్టర్ పద్మాకర్ విడుదల చేశారు.

# జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు



**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం సిటీ ఎండాడ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సావిత్రీబాయి జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విశాఖ జిల్లా వైఎస్ఆర్ సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ నిర్వహణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కోలా గురువులు, శాసనమండలి సభ్యురాలు వరుదు కల్యాణి, పలువురు సమన్వయ కర్తలు, మాజీ శాసనసభ్యులు,పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు,డైరెక్టర్ లతో కలిసి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు పాల్గొని సావిత్రి భాయి పూలే కు నివాళలర్పించారు.ఈ సందర్భంగా వరుదు కళ్యాణి,కోలా గురువులు మాట్లాడుతూ భూస్వామ్య, మత వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజాస్వా మ్య వ్యవస్థ కోసం పాటుపడిన తొలి మహిళ అని కొనియాడారు.బొడ్డు అప్పలనాయుడు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి, నిమ్న వర్గాల అభివృద్ధికి, స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి అని కొనియాడారు. జ్యోతిరావు పూలే,సావిత్రీబాయి పూలే ఆశయాల స్ఫూర్తి తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ లకు ముఖ్యంగా మహిళలకు ఐభై శాతం పదవులు కేటాయించారని ప్రశంసించారు. స్వతంత్రం వచ్చాక మొదటిసారి బీసీ లకు రాజ్యాధికారం కల్పించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.బీసీ లను గౌరవించి అందలమెక్కించిన జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో బీసీ లందరూ వెన్నుముకగా నిలిచి 175 నియోజక వర్గాల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డిని పీఠం ఎక్కించడానికి సిద్ధం కావాలని కోరారు.బీసీ లను నమ్ముకుని ఎన్నికల బరిలోకి దిగుతున్న జగన్మోహన్ రెడ్డికి బీసీ లు అండగా నిలిచి,అక్రమ పొత్తులతో బరిలోకి దిగుతున్న చంద్రబాబు అండ్ కో ను చిత్తుచిత్తుగా ఓడించాలని బొడ్డు అప్పలనాయుడు పిలుపునిచ్చారు.

# ఎన్నికల బాండ్ల వివరాలపై ఎస్‌బీఐకి సుప్రీం సూటి ప్రశ్న



దిల్లీ: ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ)పై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గత 26 రోజులుగా ఏం చేశారంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది.

రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఆ సమాచారాన్ని ఈ నెల 13లోగా బహిరంగపరచాలని ఈసీకి స్పష్టంచేసింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది.

'గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. గత 26 రోజులుగా మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. మీ దరఖాస్తులో ఆ విషయాలు ఏవీ లేవు' అని ధర్మాసనం అడిగింది. ఎస్‌బీఐ వెంటనే ఆ వివరాలను ఎన్నికల సంఘానికి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది.

## రూ. లక్ష కోట్ల విలువైన 112 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేసిన మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలోని గురుగ్రామ్ లో దేశవ్యాప్తంగా దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన 112 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, ఢిల్లీలో కార్యక్రమాలు నిర్వహించే సంస్కృతి నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలలో పెద్ద పెద్ద కార్యక్రమాలు నిర్వహించే స్థాయికి మారడాన్ని ప్రధాని గుర్తు చేశారు. ఆధునిక రహదారి వ్యవస్థల అనుసంధాన దిశగా నేడు దేశం మరో పెద్ద, ముఖ్యమైన ముందడుగు వేసిందని ఆయన అన్నారు.

నరేంద్ర మోదీ సమస్యల నుంచి అవకాశాలకు దిశ పరిస్థితి చూరడాన్ని ఎత్తిచూపుతూ మౌలిక సదుపాయాల అభివృద్ధి వాళ్ళ కలిగే పరివర్తన ప్రభావాన్ని నొక్కి చెప్పారు. సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవడంలోని ప్రాముఖ్యతను, మోదీ పాలన ముఖ్యలక్షణం గా ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ్ లో ప్రధానమంత్రి ప్రారంభించిన ప్రధాన ప్రాజెక్టులు:

ఆనందపురం - పెందుర్తి-అనకాపల్లి సెక్షన్ ను సుమారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.2.950 కోట్ల వ్యయం -

ఆంధ్రప్రదేశ్ లో శంకుస్థాపన చేయనున్న ప్రాజెక్టులలో బెంగళూరు కడప్ప - విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే, మొత్తం 14 ప్యాకేజీలు అంచనా విలువ రూ.14,000 కోట్లు.

**ప్రధాన మంత్రి శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్లో ప్రధాన ప్రాజెక్టులు**

NH-67 ముద్దనూరు నుంచి తాడిపత్రి వరకు కిమ.0/000 నుంచి కిమ. 51/119 (51.119 Km) వరకు అదనపు జాగాలో (పిస్ట్ షోల్డర్ కాన్ఫిగరేషన్) ఇప్పటికి ఉన్న రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించడం: మొత్తం పొడవు 57.12 8.బీ - . 724 5

NH 7166లో 56o400 కిమ నుండి 120o 300 కిమి వరకు ఉన్న రహదారిని నాలుగు లేన్ల వరకు విస్తరించడు. పునర్నిర్మాణం. (అంటే, బి. కొత్తపల్లి జంక్షన్ నుంది గోరంట్ల వరకు) (కిమీ 70o200 నుండి కిమీ 77o105 వరకు కదిరి బైపాస్ మినహా)బీ మొత్తం పొడవు 57 కి.మీ.తో వ్యయం రూ.840 కోట్లు.

NH 716G మొత్తం పొడవు 57 కి.మి.తో వ్యయం రూ.840 కోట్లు.

కొత్తగా ప్రకటించిన జాతీయ రహదారి ఐన సోమయాజులపల్లి- ఫోన్ రోడ్ (NH - 340B) పునర్నిర్మాణం -నవకరణ Km 0/0 నుంచి 56/200 వరకు (డిజైన్ చైనేజ్. కిమ 0/00 నుంచి కిమి 53/33 వరకు%8% 2022-23 వార్షిక ప్రణాళిక ప్రకారం EPC మోడ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో అదనపు జాగాలో రెండు లెన్లకు మొత్తం పొడవు 53.3 కి.మీ.లో అంచనా రూ.630 కోట్లు.

శ్రీ సత్యసాయి జిల్లాలోని %చీ౦%-342లోని పుట్టపర్తి-కోడూరు నక్షన్కి పునరుద్ధరణ ఆధునికికరణ 32/0 నుంచి కిమీ 79/650 (డిజైన్ చైనేజ్ కిమీ 32000 నుంచి కిమి 78o760 వరకు) సుగమం చేసిన భుజాలతో(అదనపు జాగాలో) 4-లెన్గా ఉంటుంది. 2022-23 వార్షిక ప్రణాళిక కింద EPC మోడ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం పొడవు 46.7 కి.మీ.లో అంచనా వ్యయం రూ.1319 కోట్లు.

సీతారామపురం నుంచి దుత్తలూరు వరకు ఉన్న %చీ౦-167 దీ+% సెక్షన్ కి.మీ నుంచి అదనపు జాగాలో ఉన్న రహదారిని 2 లెన్గా పునరుద్ధరణ, అప్గ్రేడ్ చేయడం 0/000 నుంచి కి.మీ. 2022-23 వార్షిక ప్రణాళిక ప్రకారం %జ్మాజ% మోడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 36/400 (36.400 కి.మీ)బీ మొత్తం పొడవు 36.4 కి.మీ.లకు అంచనా వ్యయం రూ. 364 కోట్లు.

కడప సరిహద్దు- జమ్మలమడుగు సెక్షన్ నుంచి కొత్తగా ప్రకటించిన జాతీయ రహదారి పునర్నిర్మాణ అప్ గ్రేడేషన్ అంటే డిజైన్ చైనేజ్. కిమీ 248o010 నుంచి కిమీ 269900 వరకు 2 లెన్ తో పాటు అదనపు జాగాలో (పిట్ఖ్ షోల్డర్ కాన్ఫిగరేషన్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, మొత్తం పొడవు 21.9.కి.మీ.లో అంచనా వ్యయం రూ.293 కోట్లు

వొడరేవు చిలకలూరిపేట సెక్షన్ (డిజైన్ చైనేజ్ 0o00 నుంచి 47o000 వరకు) NH-167A (ప్యాకేజీ-I)ని 4 లెన్ విస్తరించడం, 2022-23 వార్షిక ప్రణాళిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో EPC మోడ్లో పిల్డ్ షోల్డర్ కాన్ఫిగరేషన్ మొత్తం పొడవు 47 కి.మి.తో అంచనా వ్యయం రూ.1064 కోట్లు.

ముదిరెడ్డిపల్లి నుంచి కమీ 22/300 నుంచి కిమి.58/635 వరకు పునర్నిర్మాణం మరియు నవీకరణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో NH-167B పోరుమామిళ్ల సెక్షన్ కడప/ నెల్లూరు సరిహద్దు (వయా) రెండు లెన్లు: మొత్తం పొడవు 36.33 4. 2. 2795 పునర్నిర్మాణం, నవీకరణ, కడప /నెల్లూరు సరిహద్దు కిమి. 58/635 నుంచి కమి, 99/409 వరకు CS పుర (ద్వారా) NH-167B సీతారాంపురం నక్షన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద షోల్డర్ కాన్ఫిగరేషన్లతో రెండు లెన్లకు, మొత్తం పొడవు 40.8 కి.మీ.తో అంచనా వ్యయం రూ.286 కోట్లు- ఈ ప్రాజెక్టులు జాతీయ రహదారి అనుసంధానంగా దేశవృద్ధికి గణనయంగా దోహదపడతాయి, అలాగే సామాజిక ఆర్థిక వృద్ధిని పెంచడంలో, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో, దేశవ్యాప్తంగా ప్రాంతాలలో వాణిజ్యం వర్తకాల్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి.

పంచాంగం

మంగళవారం 12-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం .శిశిర ఋతువు
మాఘ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. విదియ ఉ. 10.48 |
| నక్షత్రం | : రేవతి రా. 12.34 |
| వర్జ్యం | : ప. 01.20 ల 02.50 |

# మళ్లీ 'యే దిల్ మాంగే మోర్' అంటున్న పెప్సీ

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన పాప్ సంస్కృతికి నివాళిగా, సమకాలీన స్ఫూర్తిని ఆలింగనం చేసుకుంటూ, దాని గొప్ప వారసత్వం నుండి స్ఫూర్తిని పొందుతూ, పెప్సి సాహసోపేతమైన కొత్త ప్రపంచ బ్రాండింగ్‌ను ఆవిష్కరించింది. సమష్టిగా, పెప్సి భారతదేశంలో సూపర్ స్టార్ యష్‌ని కలిగి ఉన్న తన క్లాసిక్ 'యే దిల్ మాంగే మోర్' ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. ఈ మైలురాళ్ళు కాలానుగుణంగా సంతోషకరమైన ప్రయాణాన్ని మాత్రమే కాకుండా దిగ్గజ ప్రచారానికి కొత్త శకాన్ని కూడా తెలియజేస్తాయి.

'యే దిల్ మాంగే మోర్,' అనేది జీవితంలో మరింత ఎక్కువ కోసం తహతహలాడే వారికి ఒక నివాళి. ఇది ఈ పదబంధం యొక్క ప్రాముఖ్యతను లోతుగా పరిశోధిస్తుంది, బాహ్య అర్థాన్ని మించిపోతుంది . కలలను అలసిపోకుండా వెంబడించడానికి ఇది ఒక శక్తివంతమైన పిలుపు, యువత తమ అపరిమితమైన సామర్థ్యాన్ని వెలికితీయాలని మరియు ఎల్లప్పుడూ మరిన్నింటి కోసం ప్రయత్నించాలని కోరుతుంది . అవకాశాలతో నిండిన ప్రపంచంలో, తక్కువ ఖర్చుతో స్థిరపడడం అనేది ఒక ఎంపిక ఎంత మాత్రమూ కాదు.

వ్యక్తిగత అభిరుచులు మరియు సామాజిక అంచనాల మధ్య శాశ్వతమైన టగ్-అఫ్-వార్ ను ప్రతిబింబిస్తూ టీవీ వాణిజ్య ప్రకటన ప్రారంభమవుతుంది. "యే దిల్ మాంగే మోర్" అనే స్ఫూర్తితో పాన్ ఇండియా స్టార్‌డమ్‌కు అతని ప్రయాణం ప్రతిధ్వనిస్తుంది, రాకింగ్ స్టార్ యష్ కనిపించగా , యువత తమ అభిరుచులను హృదయపూర్వకంగా స్వీకరించాలని టివిసి కోరుతుంది. యువతకు ర్యాలీగా ఉపయోగపడుతోంది, ఇది సామాజిక నిబంధనల నుండి బయటపడటానికి మరియు వారి ప్రత్యేకతను స్వీకరించడానికి వారిని సవాలు చేస్తుంది. జీవితంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ప్రకటన యువత తమ కలలను సంకోచం లేకుండా కొనసాగించేలా ప్రోత్సహిస్తుంది. 'యే దిల్ మాంగే మోర్' అనే శక్తివంతమైన శ్లోకంతో ముగుస్తుంది, ఈ ప్రచారం వీక్షకుడి మనస్సులో చెరగని ముద్రను వేస్తూ, ఎల్లప్పుడూ మరిన్నింటి కోసం ప్రయత్నించే సాహసోపేత వేడుకను పటిష్టం చేస్తుంది.

## రంగేసిన మంచూరియా, పీచు మిఠాయి విక్రయాలపై కర్ణాటకలో నిషేధం



**బెంగళూరు:** కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కృత్రిమ ఫుడ్ కలర్‌తో చేసే గోబీ మంచూరియా, కాటన్ క్యాండీ (పీచు మిఠాయి) విక్రయాలపై నిషేధం విధించింది. వీటిల్లో రంగుల కోసం ఉపయోగించే రోడమైన్-బి అనే రసాయన ఏజెంట్ ఆరోగ్యానికి హానికరమని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ సోమవారం వెల్లడించింది.

కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండురావు దీనిపై తాజాగా మీడియా సమావేశం నిర్వహించారు. "కొన్ని ఆహార పదార్థాల తయారీకి హానికారక రసాయనాలు ఉపయోగిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ఆరోగ్య అధికారులు రాష్ట్రవ్యాప్తంగా పలు ఫుడ్ సెంటర్ల నుంచి 171 నమూనాలను సేకరించారు. వాటిని పరీక్షించగా.. 107 పదార్థాల్లో హానికర కృత్రిమ రంగులను ఉపయోగించినట్లు తేలింది. వాటిల్లో రోడమైన్-బి, టార్ట్రజైన్ వంటి రసాయనాలను వినియోగిస్తున్నారు. ఇవి ఆరోగ్యానికి ముప్పు తీసుకొస్తాయి" అని పేర్కొన్నారు.

అందుకే, అలాంటి రసాయనాలతో చేసే కలర్డ్ గోబీ మంచూరియా, పీచు మిఠాయి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సురక్షితం కాని రసాయనాలను ఉపయోగించే ఫుడ్ సెంటర్లపై అధికారులు కేసు నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధలను పాటించని వారికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు లైసెన్సును రద్దు చేస్తామని తెలిపారు. అయితే, ఎలాంటి రంగులద్దని తెల్లని పీచు మిఠాయి విక్రయాలపై ఎలాంటి నిషేధం లేదని, వాటి విక్రయాలు కొనసాగించొచ్చని మంత్రి స్పష్టం చేశారు.

**వేలంలో రూ.35 వేలు పలికిన నిమ్మకాయ.. ఎందుకంత ధర!**

ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కూడా ఇదే 'రోడమైన్-బి' కారణంతో పీచు మిఠాయి విక్రయాలను నిషేధించిన విషయం తెలిసిందే. ఇక, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలోనూ కాటన్ క్యాండీపై నిషేధం అమల్లో ఉంది.

సాధారణంగా ఈ రోడమైన్-బిని 'ఇండస్ట్రియల్ డై'గా పిలుస్తారు. అంటే దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో ఎక్కువగా వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం వినియోగించకూడదు. దీనివల్ల దీర్ఘకాలంలో సమస్యలు తలెత్తే అవకాశముందని అధికారులు తెలిపారు. ఇది ఎక్కువ మొత్తంలో మన శరీరంలోకి వెళ్తే.. కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపిస్తుందని, అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదముందని ఆరోగ్య నిపుణులు వెల్లడించారు.

# వి-శాఖ సమాచారమ్

మంగళవారం 12-03-2024


## మాటల తూటాలు

రాజకీయ సభలు ప్రారంభం అయ్యాయి. సభలలో ప్రత్యర్థులను తిట్టడమే ధ్యేయంగా నాయకులు పోటీలు పడుతున్నారు. ఈ తిట్ల స్థాయి మరీ విపరీతంగా ఉంటుండగా కొన్నిచోట్ల అవి గౌరవాన్ని భంగపరిచేవిగా ఉంటున్నాయి. పెద్ద మనుష్యులుగా జీవించడం నేర్చుకున్నవారు ఇతరులను విమర్శించాలంటే ఎంతో భయపడతారు. తగినంత విషయం ఉన్నప్పటికీ వారి విమర్శలు చాలా సున్నితంగా ఉంటాయి. అంతేకాకుండా వినేవారికి అది ఒక ప్రశ్నలాగా, విషయాన్ని చర్చించుకునేలాగా, విజ్ఞతతో అవగాహన చేసుకునేలాగా మాత్రమే ఉంటాయి. ఎవ్వరైనా వారు తమ పదవీకాలంలో ప్రజలకు చేసిన మేలును గురించి చెప్పడం న్యాయంగాను, ధర్మంగాను ఉంటుంది. ఇంకా మిగిలిపోయిన కార్యక్రమాలు, తమ ప్రభుత్వమే వాటిని కొనసాగించగలిగే అవకాశాలు చర్చిస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. ప్రభుత్వం నడుపుతున్నవారు కూడా తమ ప్రగతిని ప్రజలకు అర్థమయ్యేలా విశ్లేషించకుండా ప్రత్యర్థులను పదేపదే నిందిస్తూ, అవమానపరుస్తూ, గేలి చేస్తూ, నిందారోపణలు చేస్తూ ప్రజలలో ఉత్సాహం నింపేందుకు కృషిచేస్తున్నారు.

ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వంలో ఉన్న పార్టీపై అనేక రకాలుగా దాడులు చేస్తున్నాయి. వారి సభలలో పాలక పార్టీపై అనేక అభియోగాలు మోపుతున్నారు. వాటిని సహేతుకంగా విశ్లేషిస్తే ప్రజలు అర్థం చేసుకోగలరు. కానీ ఆరోపణలకు ఆధారాలను, కష్టనష్టాలను ఎవ్వరూ విశ్లేషించడం లేదు. అసలు రాజకీయ సభలలోని ప్రజలు నాయకుల మాటలు వింటున్నారా? అర్థం చేసుకుంటున్నారా? అర్థం అయితే ఎలా స్పందిస్తున్నారు? మధ్యలో ఎందుకు వెళ్లిపోతున్నారు? వీరంతట వీరు స్వయంగా వచ్చారా? బలవంతంగా తీసుకురాబడ్డారా? ప్రలోభాలకు గురిచేయబడ్డారా?.... ఇలాంటి ప్రశ్నలకు ఏ రాజకీయ పార్టీ నాయకుల నుండి సమాధానం లేదు. సభలు ఏర్పాటు చేయడం, వాటిని నిర్వహించడం, అందుకు అవసరమైన జనాభాను అక్కడికి రప్పించడం, అందుకు కోట్లాది రూపాయలు వెచ్చించడం ఒక ప్రహసనంలా మారింది. దురదృష్టవశాత్తు ఇలాంటి సభలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించే ప్రసార మాధ్యమాలు, తమకు అనుకూలంగా మలిచి చూపించే ముద్రణా మాధ్యమాలు పూర్తిగా తమ వ్యాపార విలువలకు కట్టుబడి పనిచేస్తున్నాయి.

రాజకీయ సభలలో చేసే ప్రసంగాల సారాంశాన్ని పనీపాటా లేని కొందరు వ్యక్తులు టెలివిజన్ కేంద్రాలలో కూర్చొని చర్చించడం, సదరు నిర్వాహకుడు తాను అనుకున్న సమాధానాన్ని చర్చావేదిక ద్వారా రాబట్టాలనుకోవడం, మూర్ఖులు, ఆవేశపరులు, వెర్రిధోరణి కలవారిని రెచ్చగొట్టి ఒకరినొకరు కొట్టుకునేలా చేయడం, వీలైనంత అసహ్యంగా తిట్టుకునేలా చేయడం పెద్ద వ్యసనంగా మారింది. ఇలాంటి చెత్త ప్రహసనానికి అలవాటు పడిన ప్రేక్షకులకు కొదవలేదు. విలువైన సమయాన్ని ఇలాంటి కార్యక్రమాలు చూస్తూ వృథా చేసుకోవడం, తమకు ఆనందం కలిగితే వెర్రెక్కిపోవడం, తమకు అనుకూలమైన విషయాలు వినిపిస్తే వాటిని తీసుకొని ఇతరులతో చర్చించడం, వాదించడం, వాటినే వాస్తవాలుగా ప్రచారం చేయడం ప్రజల అమాయకత్వాన్ని ప్రస్ఫూటీకరిస్తోంది. ఇలాంటి ప్రజల కోసమే అలాంటి చర్చలు వారు ఏర్పాటు చేస్తుండగా వాట్సాప్ గ్రూపుల్లో ఈ చర్చలపై పరస్పర వ్యాఖ్యలు మరీ ఇబ్బందికరంగా ఉంటున్నాయి. వీటిస్థాయి పెచ్చుమీరి పోలీస్ కేసుల వరకు వెళ్లిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి.

రాజకీయ సభలలో చేస్తున్న చౌకబారు వ్యాఖ్యలు, ప్రసంగాలు ప్రజల మానసిక స్థాయిని ప్రతిబింబిస్తున్నాయి. ఇటువంటి వ్యాఖ్యలను విని ప్రజలు ఆనందిస్తారని ఆయా ప్రసంగీకులు విశ్వసిస్తున్నారు. తిట్లను, విపరీతమైన భావాన్నిచ్చే విమర్శలను ప్రజలు కోరుకుంటున్నారని భావించడం, వారి స్థాయిని దిగజార్చడమే తప్ప మరేమీ కాదు. తమను అభిమానించేవారు, తమవల్ల ప్రయోజనాలు పొందినవారు, తాము అద్దెకు తెచ్చుకున్నవారు తమ ప్రసంగాలకు అనుకూలంగా స్పందించవచ్చునేమో కాని గౌరవనీయులైన ఓటర్లు ఇలాంటి విషయాలను అసహ్యించుకుంటారని, ఇలాంటి వ్యాఖ్యల ద్వారా వారివద్ద ఇప్పటి వరకు ఉన్న గౌరవాన్ని పోగొట్టుకుంటామని, నమ్మకాన్ని కోల్పోతామని ప్రసంగీకులు తెలుసుకోవాలి.

## లీడర్ పీపుల్స్ సర్వీసెస్ వ్యవస్థాపకులు వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు కుర్చీలు బహూకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లీడర్ పీపుల్ సర్వీసెస్ తరపున, లీడర్ పీపుల్స్ వ్యవస్థాపకులు వ్యవస్థాపకులు వి.వి. రమణమూర్తి శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఉచిత ట్యూషన్ సెంటర్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేటర్ స్కూళ్లకు దీటుగా చక్కని కుర్చీలను అందించారు. చదువుకోడానికి రాసుకోవడానికి వీలుగా, అలాగే ప్రతి ఆదివారం కంప్యూటర్ క్లాసులు అటెండ్ అవ్వడానికి వీలుగా అటాచ్డ్ కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి గారు మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారి ఫ్రీ ట్యూషన్ సెంటర్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని, సంస్థ ద్వారా నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్ ను, కంప్యూటర్ క్లాసులను విద్యార్థులందరూ వినియోగించుకోవాలని, ఉన్నత స్థాయికి రావాలని, దానికి కావలసిన సహాయాన్ని తాము ఎప్పుడూ అందిస్తామని, సంస్థ వారికి అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ, రమణమూర్తి గారు కార్పొరేటర్ స్కూల్లో ఉండే విధంగా అటాచ్డ్ కుర్చీలను, విద్యార్థులకు సౌకర్యంగా ఉండే చక్కని కుర్చీలను అందించిన రమణమూర్తి, ఎప్పుడు కూడా సంస్థకు, సంస్థ ట్యూషన్ విద్యార్థులకు వివిధ రకాలుగా సహాయపడుతూ ఉండే రమణ మూర్తి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్కెఎంఎల్ దేవస్థానం చైర్మన్ శ్రీమతి కొల్లి సింహాచలం, టి.కృష్ణ, సంస్థ అధ్యక్షులు అప్పారావు, మహిళా సభ్యులు నాగమణి సుజాత, రత్న, ఉమాదేవి, భవాని, సావిత్రి, అచ్యుత మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పివిటిజి రైతులకు పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు పంపిణీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పివిటిజి గిరిజన రైతులు వ్యవసాయ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో రూ.29.99 లక్షల విలువైన 14 పవర్ టిల్లర్లు, రూ.1.57 కోట్ల విలువైన 140 పవర్ వీడర్లను గిరిజన రైతులకు సోమవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడతల వారీగా సివిటిజి రైతులకు పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు పంపిణీ చేస్తామన్నారు. రూ.2 లక్షల 14 వేల విలువైన పవర్ టిల్లరుకు ఉద్యాన వన మిషన్ నుండి రూ.75 వేలు, ఐటిడి ఏ నుండి రూ.75 వేలు రాయితీ మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారుని వాటా కింద రూ.54 వేల రెండు వందలు చెల్లించాలని చెప్పారు. రూ.1 లక్ష 12 వేల పవర్ వీడర్లకు ఉద్యాన వన మిషన్ నుండి రూ.50 వేలు, ఐటిడిఏ నుండి 44 వేల 900లు రాయితీ అందిస్తారని లబ్దిదారుని వాటా కింద రూ.17,300లు చెల్లించాలని చెప్పారు. వ్యవసాయ ఉపకరణాలతో రైతులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. పవర్ టిల్లర్లను, పవర్ వీడర్లను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్. ప్రభాకర రావు, ఎం. వేంకటేశ్వరరావు, ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్. అశోక్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, ఉద్యాన వన అధికారులు, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు పాటశాలలలో మౌళిక సదుపాయాలు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** నాడు- నేడు పనులతో పలు పాటశాలల్లో మంచి మార్పును చూసామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ అన్నారు. సోమవారం పాడేరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పిఒ డెస్క్ టాప్ ప్రాజెక్ట్ కు ముందుకు వచ్చిన సర్పంచ్ లను అభినందించారు. మండలంలో సుమారు 90 పాటశాలల్లో 2200 మంది విద్యార్థిని, విదార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, నాడు- నేడు కింద ఎంపికైన పాటశాలలు మినహా మిగిలిన పాటశాలల్లో విద్యార్థులు డెస్క్ బెంచ్ లు లేక నేలపై కూర్చొని విద్యను అభ్యసించడం భాదాకరమని ఆవేదన వ్యక్త పరిచిన పిఒ గతంలో పాడేరు మండల సర్పంచ్ లతో సమావేశమయ్యారు. ఆ ఆవేదనలో నుంచి ఒక కొత్త ఆలోచన రూపు దిద్దుకొంది. అదే ... నేలపై కూర్చుని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన 600 డెస్క్ బెంచీలు ఏర్పాటు. మరి నిధుల విషయానికి వస్తే మండలంలోని సర్పంచ్ లతో సమావేశమైన ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారిముందు ఇదే విషయాన్ని ప్రస్తావించగా వారంతా ఉత్సాహంతో 15వ ఆర్థిక సంఘం నిదులనుండి డెస్క్ బెంచీల మంజూరుకు నిధులు అందజేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి సోమవారం మొదటి దశగా 60 బెంచీలను అందజేశారు. దీంతో విద్యార్థులకు నేలపై కూర్చుని విద్యను అభ్యసించే సమస్య తొలగిపోయింది. ఈ సందర్భంగా పిఒ మండలంలోని డెస్క్ టాప్ ప్రాజెక్ట్ కు ముందుకు వచ్చిన సర్పంచులను అభినందిస్తూ... మిగిలిన మండలాలలోని సర్పంచులు కూడా డెస్క్ టాప్ ప్రాజెక్ట్ అమలుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎస్. రత్నకుమారి, ఎంపిడిఓ నవీన్ కుమార్, పలువురు సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సెయింట్ జోసెఫ్స్ లోటీమ్ బిల్డింగ్, లీడర్షిప్"పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల అధ్యాపకులకు "టీమ్ బిల్డింగ్ & లీడర్షిప్"పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, సియివో & సెక్రటరీ, ఇంతియాజ్ అర్షద్ ముఖ్య ఉపన్యాసకుడుగా వ్యవహరించి అధ్యాపకులకు టీమ్ బిల్డింగ్ మరియునాయకత్వ కౌశలాలని రకరకాల ఆటలు, పజిల్స్, నాటికల ద్వారా వివరించారు.

కిందటి వారం నుండి ప్రారంభమైన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నేటితో ముగిసిందని వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ తెలిపారు.

అధ్యాపకులు సదస్సు నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అధ్యాపకులకు ప్రమాణ పత్రాలు అందచేసారు.

## నేడు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, మార్చి 11 : జిల్లా పరిషత్ ఛైర్మన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన 1 నుంచి 7వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు మంగళవారం (మార్చి 12) నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.00 గంటలకు సమావేశాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రెండో స్థాయీ సంఘ సమావేశం జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమవుతుందని, 5వ స్థాయీ సంఘ సమావేశం కూడా అదే సమయంలో జడ్పీ వీసీ హాలులో జరుగుతుందని వెల్లడించారు. ఉదయం 11.00 గంటలకు నాల్గో స్థాయీ సంఘ సమావేశం జడ్పీ సమావేశ మందిరంలో జరగనుండగా అదే సమయంలో వీసీ హాలులో మూడో స్థాయీ సంఘ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 12.00 గంటలకు ఒకటో స్థాయీ సంఘ సమావేశం జడ్పీ సమావేశ మందిరంలో జరగనుండగా అదే సమయంలో ఆరు, ఏడో స్థాయీ సంఘ సమావేశాలు వీసీ హాలులో జరుగుతాయని జడ్పీ సీఈవో వివరించారు.

జిల్లా అధికారులందరూ తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర ప్రగతి నివేదికలతో జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలకు హాజరు కావాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 28 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పోలీసు స్పందన కార్యక్రమానికి 28 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదు దారులుసమస్యలను అదనపు ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకున్న అడిషనల్ కమీషనర్ దంపతులు




**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సింహాచలం సోమవారం విశాఖపట్నం జివిఎంసి అడిషనల్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథం ఐఏఎస్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ పర్యవేక్షణ అధికారి రమణ పి ఆర్ ఓ నాయుడు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభ ఆలింగనము తదుపరి స్వామివారి దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇచ్చి ఆలయ పర్యవేక్షణ అధికారి రమణ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అల్లిపురం వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీశంకర గ్రంథాలయ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రంథాలయ అధ్యక్షుడిగా పాలమరశెట్టి శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బుద్ధ గోపాలకృష్ణ(గోపి), వైస్ ప్రెసిడెంట్ గా శరగడం భాస్కరరావు, కార్యదర్శిగా పాలమరశెట్టి శ్రీను, జాయింట్ సెక్రటరీ లుగా రాపేటీ బాబాజీ, రాపేటి శేఖర్, క్యాషియర్ గా సూరిశెట్టి నరసింగరావు(వేలు), జాయింట్ క్యాషియర్గా నారిండ్ల కృష్ణ పాపారావులను ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గ సభ్యులు ఆదివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యవర్గం 2024-2026 వరకు కొనసాగుతుందని అధ్యక్షుడు శ్యామ్ కుమార్ తెలిపారు.

## ప్రజా సుభిక్షత కోసమే సౌర హెూమం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ప్రజా సుభిక్షత కోసమై జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ ఆదివారం నాడు నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి మున్సిపాలిటీలో గల గొల్లల కొండపై సౌర,అరుణ హెూమాన్ని చేపట్టినట్లు స్థానిక జనసేన నాయకులు తెలిపారు.ఈ హెూమం అనంతరం భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హెూమంలో జనసేన పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు,పట్టణ పార్టీ కార్యదర్శి కొనగల రామకృష్ణ,రూరల్ అధ్యక్షులు అన్నం బాబ్జీ, సీనియర్ నాయకులు గుర్రాల శేఖర్,మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,నాయకులు, జనసైనికులు, స్థానిక ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిరోజూ పెరుగు తింటే ఏం జరుగుతుంది



కొందరికీ పెరుగు అంటే ఇష్టం ఉండదు. మరికొందరికీ మొత్తం అన్నం తిన్నాక ఒక్క ముద్ద పెరుగన్నం తిననిదే తృప్తిగా అనిపించదు. నిజానికి పెరుగు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి వివరాలు చూద్దాం.

**పెరుగులోని పోషకాలు:** రోజూ పెరుగు తీసుకుంటే ఎనన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది.

**గుండె ఆరోగ్యం:** పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. పెరుగులోని ప్రోటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి.

**ఎముకల బలానికి:** ముందుగా చెప్పుకున్నట్లుగానే పెరుగులో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎముకలు, దంతాలకు చాలా మంచిది. అదే విధంగా ఇమ్యూనిటీ పెంచడంలో పెరుగు చాలా మంచిది. పెరుగులోని ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి.

**జీర్ణ సమస్యలు:** కొంతమందికి గుండెల్లో మంట, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి చాలా సమస్యలు వస్తాయి. వీటి కారణంగా చాలా ఇబ్బంది పడతారు. అలాంటి వారు రెగ్యులర్‌గా పెరుగు తింటే సమస్య తగ్గుతుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి.

**చర్మ ఆరోగ్యం:** పెరుగు తినడం వల్ల వరీర ఆరోగ్యమే కాదు.. చర్మ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ఇందులోని ప్రోటీన్స్, విటమిన్లు, మినరల్స్ చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. చర్మం మెరిసేలా చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్గా పెరుగు తినడం మంచిది.

**ఇలా తినొద్దు:** అదే విధంగా, పెరుగుని ఫ్రిజ్‌లో పెట్టినప్పటికీ అది ఒకట్రెండు రోజుల కంటే ఎక్కువగా ఉంచి తినొద్దు. దీని వల్ల కొన్నిసార్లు కడుపు నొప్పి వస్తుంది. మీకు అలర్జీ ఉన్నా కూడా తినకూడదు. దీని వల్ల అలర్జీ పెరుగుతుంది. పుల్లని పండ్లతో కలిపి అసలు తినొద్దు.

# హై బిపికి కరివేపాకు వైద్యం



కరివేపాకు భారతీయ వంటకాలలో సాధారణంగా ఉపయోగించే ఒక ప్రసిద్ధ వంటగది పదార్థం. ఆహారానికి రుచి మంచి సువాసనను జోడించడమే కాకుండా, ఈ సాధారణ ఆకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.

వాటిలో ఒకటి గుండె ఆరోగ్యాన్ని కాపాడు కోవడం మరియు అధిక రక్త పోటును తగ్గించడం. కరివేపాకు రక్తపోటుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని చాలా మందికి తెలియదు. ఈ ఆకులు యాంట ీహైపెర్టెన్సివ్ లక్షణాలను కలిగి ఉన్నాయని నమ్ముతారు.

అధిక రక్తపోటుతో బాధపడే వారికి కరివేపాకులను ఆహారంలో చేర్చుకోవడం ఎంత మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

**పొటాషియం అధికంగా ఉంటుంది:** కరివేపాకు పొటాషియం యొక్క మంచి మూలం, ఇది రక్త పోటును నియంత్రించ డంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొటా షియం సోడియం యొక్క ప్రభావాలను ఎదుర్కో వటానికి సహాయ పడుతుంది.

కరివేపాకు వంటి పొటాషియం-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం ద్వారా, మీరు మీ శరీరంలో ఎలక్ట్రోలైట్స్ యొక్క ఆరోగ్యకరమైన బ్యాలెన్స్‌ను నిర్వహించడంలో సహాయపడ వచ్చు, ఇది తక్కువ రక్తపోటుకు దారితీస్తుంది. గుండెను కూడా రక్షిస్తుంది.

**యాంటీఆక్సిడెంట్ లక్షణాలు:** కరివేపాకు లో ఫ్లేవనాయిడ్స్ మరియు పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయ పడతాయి. ఇది రక్తనాళాల నష్టం మరియు వాపుకు దోహదం చేస్తుంది, ఈ రెండూ అధిక రక్తపోటుతో సంబంధం కలిగి ఉంటాయి.

**శోథ నిరోధక ప్రభావాలు:** దీర్ఘకాలిక మంట అధిక రక్తపోటుతో ముడిపడి ఉంది. కరివేపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళ నాలు ఉన్నాయి, ఇవి రక్త నాళాలలో మంటను తగ్గించడంలో మరియు పని తీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

**రక్తపోటును తగ్గించడానికి కరివేపాకును ఎలా ఉపయోగించాలి?**

రుచి కోసం కూరలు మరియు సూప్‌లలో తాజా లేదా ఎండిన కరివేపాకుల ను జోడించండి.

వాటిని అన్నం, వేపుడు, సాంబార్ వంటకాలకు లేదా మాంసాహార వంటకాల కు గార్నిష్‌గా ఉపయోగించండి.

కరివేపాకు టీ తయారు చేయండి లేదా ఎండిన కరివేపాకులను వేడి నీటిలో ఉడికించి ఆ రసాన్ని వడగట్టి తాగండి.

కరివేపాకు చట్నీ చేయడానికి చాలా సులభమైన మరియు రుచికరమైన మార్గం.

పచ్చికరివేపాకును ఎండబెట్టి, ఎండు మిర్చి వెల్లుల్లి, ఉప్పు, కరివేపాకు దోరగా వేయించి పొడి చేసి పెట్టుకుని రెగ్యులర్‌గా అన్నంలో నెయ్యి వేసుకుని తింటే బిపి కంట్రోల్ అవుతుంది.

# ముఖానికి నెయ్యి రాసుకుంటే ఏమౌతుంది



ప్రాచీన కాలం నుంచి భారతీయుల జీవితంలో నెయ్యి ఒక భాగం. భోజనంలో మరియు పూజలలో నెయ్యి భారతీయ జీవన విధానంతో చాలా ముడిపడి ఉంది. ఆయుర్వేదం ప్రకారం, నెయ్యి శరీరాన్ని పోషించే ముఖ్యమైన పదార్థం. ఇది సానుకూల ఆహారంగా పరిగణించబడుతుంది. శరీరంలోని హీట్ ఎలిమెంట్స్ ను బ్యాలెన్స్ చేసే సులువుగా శోషించబడే కొవ్వులలో ఇది ఒకటి.

నెయ్యి మీకు ఆరోగ్య ప్రయోజనాలను మాత్రమే కాకుండా సౌందర్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మీరు చర్మాన్ని మెరుగుపరచడానికి మరియు చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి నెయ్యిని ఉపయోగించవచ్చు.

**నల్ల మచ్చలను తొలగిస్తుంది :** మీ కళ్ల కింద నల్లటి వలయాలు మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయా? అలాంటప్పుడు దానికి నెయ్యి సరైన పరిష్కారం. మీ కంటి కింద ఉండే క్రీమ్‌లు మరియు సీరమ్‌లకు ప్రత్యామ్నాయంగా నెయ్యిని ప్రయత్నించండి. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు కనురెప్పల మీద, కళ్ల కింద నెయ్యి రాయాలి. ఉదయం శుభ్రమైన నీటితో కడగాలి. మీరు కొద్ది రోజుల్లోనే అద్భుతమైన ఫలితాలను చూస్తారు.

**డార్క్ పెదాలకు :** నల్లటి పెదవులు మీ ముఖ సౌందర్యాన్ని పాడు చేస్తున్నాయా? నెయ్యిలో పరిష్కారం ఉంది. మీ చేతివేళ్లపై నెయ్యి చుక్క రాసి పెదవులపై మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే వదిలేయండి. మరుసటి రోజు ఉదయం మీ పెదవుల మార్పును మీరు చూడవచ్చు.

**పొడి చర్మం కోసం :** మీరు పొడి చర్మంతో బాధపడుతుంటే, నెయ్యి మిమ్మల్ని రక్షించడానికి సహాయపడుతుంది. మృదువుగా మరియు నునుపైన చర్మం కోసం స్నానం చేసే ముందు కొంచెం నెయ్యి వేడి చేసి మీ శరీరానికి అప్లై చేయండి. ముఖం పొడిబారినట్లయితే నెయ్యి నీటిలో కలిపి చర్మంపై మసాజ్ చేయాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. తక్కువ వినియోగంతో మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**డల్ స్కిన్‌కి :** నెయ్యిని ఉపయోగించి డల్ స్కిన్ తొలగించి అందమైన ముఖాన్ని పొందవచ్చు. నీరసమైన మరియు నిర్జీవమైన చర్మాన్ని పునరుద్ధరించడానికి మీ ఫేస్ ప్యాక్‌లో నెయ్యిని ఉపయోగించండి. పాలు, సముద్రపు పిండిలో నెయ్యి కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని మీ ముఖం మరియు మెడకు అప్లై చేసి 20 నిమిషాల తర్వాత కడిగేయండి.

**చందనం + పసుపు + నెయ్యి:** మీ చర్మం చాలా పొడిగా మరియు కఠినమైనదిగా అనిపిస్తే, ఈ మాస్క్ మీకు సహాయం చేస్తుంది. ఈ ముసుగు నిర్జలీకరణ చర్మం కోసం ఒక నివారణ. ఫేస్ మాస్క్ చేయడానికి, కొద్దిగా గంధపు పొడి, పసుపు మరియు నెయ్యి బాగా మిక్స్ చేసి మందపాటి పేస్ట్ లా చేసి మీ ముఖానికి అప్లై చేయండి. కొద్దిసేపటి తర్వాత నీళ్లతో బాగా కడగాలి.

**శెనగ పిండి + నెయ్యి:** ఈ మాస్క్ చర్మాన్ని మృదువుగా మరియు తాజాగా మార్చడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా కొంచెం నెయ్యి మరియు శెనగపిండి లేదా బియ్యం పిండిని తీసుకొని పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి అప్లై చేసి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.

**పాలు + నెయ్యి:** ఈ సులభమైన ఫేస్ మాస్క్‌ను సిద్ధం చేయడానికి మీకు కావలసిందల్లా కొన్ని ఎర్ర పప్పులు, పాలు మరియు నెయ్యి. పాలు ఒక అద్భుతమైన క్లెన్సర్ మరియు ముఖాన్ని కాంతివంతంగా మరియు తెల్లగా మార్చడంలో సహాయపడుతుంది. నట్స్ చర్మానికి అద్భుతాలు చేస్తాయి, మృత చర్మ కణాలను తొలగించి, ఛాయను మెరుగు పరుస్తాయి. గింజలను గ్రైండ్ చేసి నెయ్యి, పాలు కలిపి ముఖానికి పట్టించి కాసేపటి తర్వాత కడిగేయాలి.

**తేనె + నెయ్యి:** అనారోగ్యకరమైన జీవనశైలి తరచుగా చర్మం యొక్క అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. అకాల చర్మం వృద్ధాప్యాన్ని నివారించడానికి, మీరు ఈ ఫేస్ మాస్క్‌ని ఉపయోగించవచ్చు. మీకు కావలసింది పాలు, తేనె మరియు నెయ్యి. ఈ పదార్థాలను కలిపి మీ ముఖానికి అప్లై చేయండి. 25 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ ముడతలు, మచ్చలు మరియు ఫైన్ లైన్లను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మ స్థితి స్థాపకతను కూడా మెరుగుపరుస్తుంది.

# ఈ పదార్థాలు వయాగ్రా కంటే అద్భుతం



వైద్యుల ప్రకారం లైంగిక సామర్థ్యం తగ్గడానికి కారణం లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడమే కాకుండా ఆహారపు అలవాట్లు సక్రమంగా లేకపోవడం కూడా. అందుకే ఈ సమస్యకు పరిష్కారం కూడా అందులోనే ఉందంటున్నారు.

ఇటీవలి కాలంలో మనిషి ఎదుర్కొంటున్న వివిధ రకాల అనారోగ్య సమస్యల్లో ఒకటి లైంగిక సామర్థ్యం తగ్గిపోవడం. ఈ సమస్య ఎక్కువగా పురుషుల్లో కన్పిస్తుంటుంది. దీనికి కారణం ఆహారపు అలవాట్లు, జీవనశైలి సరిగ్గా లేకపోవడమే. చాలామంది ఈ సమస్యకు పరిష్కారం కోసం ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంటారు. కానీ కొన్ని రకాల ఆహార పదార్థాల్ని డైట్‌లో చేర్చుకుంటే ఈ సమస్య నుంచి ఉపశమనం పొంద వచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ప్రకృతిలో లభించే వివిధ రకాల పండ్లు, కూరగాయల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచే గుణాలు పుష్కలంగా ఉన్నాయి.

వీటిలో అతి ముఖ్యమైంది మునక్కాయలు. స్వభావరీత్యా వేడి చేసేవి అయినా ఇందులో పుష్కలంగా ఉండే జింక్ కారణంగా లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. ఇక కాల్షియం, ఐరన్ కారణంగా ఎముకలు పటిష్టంగా ఉంటాయి. లైంగిక కోర్కె, టెస్టోస్టిరోన్ స్థాయిని మునక్కాయ పెంచుతుంది. వారానికి 3-4 సార్లు డైట్‌లో ఉండేట్టు చూసుకంటే లైంగిక సామర్థ్యం పెరుగుతుందంటున్నారు.

ఇక రెండవది పొట్లకాయలు. చాలామంది పొట్లకాయను ఇష్టపడరు. కానీ ఇందులో ఉండే ప్రత్యేక ఔషధ గుణాల వల్ల చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఆయాసం, ఉబ్బసం వంటి సమస్యలు దూరమౌతాయి. ఇక మూడవది పొడుగు అనపకాయ లేదా సొరకాయ. ఉప్పు, ధనియాలు, జీలకర్ర పొడితో సొరకాయ కూర కలిపి అన్నంతో తింటే మగవారిలో లైంగిక సమస్యలేమైనా ఉంటే దూరమౌతాయి. అయితే క్రమం తప్పకుండా తినాల్సి ఉంటుంది. కేవలం లైంగిక సమస్యలకే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. అంతేకాకుండా శరీరంలో వేడి, కఫం తగ్గుతాయి.

ఇక మరో ముఖ్యమైన పదార్థం పచ్చి మిర్చి. వంటల రుచిని పెంచేందుకే కాకుండా శృంగార శక్తి పెంచేందుకు అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే కాప్సియాసిన్ కారణంగా మర్మాంగాల వద్ద అలజడి ప్రారంభమై శృంగార వాంఛ కలుగుతుంది. మరో ముఖ్యమైన పదార్థం బీట్‌రూట్. డైట్‌లో వారానికి 3 సార్లు ఉండేట్టు చూసుకోవాలి. దీనివల్ల లైంగిక సామర్థ్యం అద్భుతంగా పెరుగుతుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే వయాగ్రా కంటే మెరుగ్గా పనిచేస్తుందని అంటారు.

# గోంగూర తింటే ఈ సమస్యలన్నీ దూరం



ఆకుకూర ఆరోగ్యానికి చాలా మంచిది. అందులో ఇప్పుడు గోంగూరని చాలా మంది ఇష్టంగా తింటారు. ఈ ఆకుకూరతో పప్పు, పచ్చడి, గోంగూర రైస్ అంటూ ఎన్నో రకాలు చేసుకుని తింటారు. దీని వల్ల లాభాలు చాలా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోంగూర పచ్చడి ఎలా తయారు చేయాలి?**

**గోంగూరలోని పోషకాలు:** గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటి న్‌లు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కాబట్టి, వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే చాలా మంచిది.

**క్యాన్సర్ ప్రమాదం:** ఇందులోని క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కూడా కంట్రోల్ చేస్తాయి. కాబట్టి, ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు. దీనిని పులిహోరలా చేసి తినొచ్చు, పచ్చడి, పప్పు ఎలా అయినా తినొచ్చు.

**ఎముకల ఆరోగ్యం:** ఇందులో మెగ్నీషియం, ఫాస్పరస్, కాల్షి యం పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఎము కలు బలంగా మారుస్తుంది. అంతేకాదు, ఈ గోంగూరని తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. దీంతో డ్యామేజ్ అయిన హెయిర్ ఆరోగ్యంగా నిగనిగలాడుతుంది.

**బీపి తగ్గడం:** గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది.

**లివర్ హెల్త్:** గోంగూరలోని అద్భుత గుణాలు లివర్‌లో టాక్సిన్స్ తగ్గించి కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. అదెలా అంటే.. గోంగూరని నీటిని తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనిని తింటే లివర్ డీటాక్స్ అవుతుంది. చాలా సమస్యలు దూరమవుతాయి.

**రక్తహీనత:** సోడియం, ఫాస్పరస్, క్లోరోఫిల్స్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. బచ్చలికూరలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని మెరుగ్గా చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. కాబట్టి, రక్తహీనతతో బాధపడేవారు ఈ గోంగూరని హ్యాపీగా తినొచ్చు.

# డయాబెటిస్‌కు చెక్ పెట్టే జామ, కొబ్బరి నీళ్ల మిశ్రమం



జీవితంలో ఒక్కసారి డయాబెటిస్‌కి గురైతే జీవితాంతం మందులు వాడాల్సిందే! ఇప్పటి వరకు ప్రపంచంలో ఎక్కడ దీనికి చికిత్సని లేదు. శరీరంలో ప్లీహ గ్రంథి నుండి తగినంత ఇన్సులిన్‌ను తయారవ్వనపుడు డయాబెటిస్ కలుగుతుంది. దీని కారణంగా రక్తపోటు నియంత్రణలో లేకుండా పోతుంది మరియు కణాలలో నిల్వ చేయబడదు. డయాబెటిస్ వ్యాధిగ్రస్థులు వారి ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించకపోతే అనేక ఇతర వ్యాధుల బారిన పడే ప్రమాదం పెరుగుతుంది. కావున సరైన డైట్‌ని ఎంచుకొని నిరంతరం ఆ డైట్‌ని అనుసరించడం అవసరం.

**డయాబెటిస్ రోగులు తాగవలసిన డ్రింక్స్ :** కొన్ని స్పెషల్ డ్రింక్ తాగడం వల్ల డయాబెటిస్ కలిగిన వారికి వారి రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల బరువు పెరగడం, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుందని భారతదేశ ప్రముఖ పోషకాహార నిపుణులు నిఖిల్ వాట్స్ తెలిపారు.

**జామకాయ, కొబ్బరి నీళ్ల వల్ల కలిగే లాభాలు :** డయాబెటిస్ ఉన్నవారికి జామకాయ మరియు కొబ్బరి నీళ్లతో ఒక డ్రింక్‌ని తయారు చేయవచ్చు. కాలంతో సంబంధం లేకుండా ఇది ప్రతి కాలంలో ఉపయోగకరం. జామకాయ మరియు కొబ్బరి నీళ్ల వల్ల కలిగే లాభాలు అందరికి తెలిసిందే. కానీ,ఈ రెండిటిని కలిపి చేసే డ్రింక్ డయాబెటిస్ వంటి వ్యాధులపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది.

**డయాబెటిస్ వ్యాధిపై కొబ్బరి నీళ్ల ప్రభావం :** కొబ్బరి నీళ్లలో అధికంగా ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇది శరీరంలో pH స్థాయిని సమతుల్యం చేయటమే కాకుండా జీవక్రియను కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరిలో సహజమైన చక్కరలు లభిస్తాయి, అలాగే కొబ్బరి ఫైబర్ మరియు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. ఇందులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. దీని కారణంగా చెడు కొలెస్ట్రాల్ కూడా నియంత్రించ బడుతుంది మరియు మధుమేహం వ్యాధి నుండి తాత్కాలికంగా ఉపశమనాన్ని కలిగిస్తుంది కలిగిస్తుంది.

**రక్తపోటుని నియంత్రించే జామ:** జామపండులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. డయాబెటిక్ వారు తీసుకునే డైట్ లో ఇది తప్పనిసరి. ఇందులో సోడియం, కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. అలాగే పొటాషియం మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కావున, ఇది రక్తంలో చక్కెర స్థాయిని సులభంగా నియంత్రించడంలో సహాయపడుతుంది.

**జామకాయ - కొబ్బరి నీళ్ల తయారీ:** ముందుగా 2 నుంచి 3 జామపండ్లను తీసుకొని తొక్క తీసి దానిని గ్రైండ్ చేసి వడకట్టి విత్తనాలను వేరు చేయాలి. తర్వాత ఆ జ్యూస్ లో ఒకటి లేదా ఒకటిన్నర కప్పుల కొబ్బరి నీళ్లు పోసి కలిపి అందులో నిమ్మరసం మరియు ఒక చెంచా అల్లం పేస్ట్‌ని కలపాలి. రుచి కోసం అయితే కొన్ని తులసి ఆకులను మెత్తగా దంచి పైన అలంకరించి తీసుకోవాలి.

# నల్ల ద్రాక్ష వలన లాభాలు



శరీరాభివృద్ధికి, ఆరోగ్యంగా ఉండటానికి పండ్లు ఎంతో అవసరం. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో నల్ల ద్రాక్ష కూడా ఒకటి. నల్ల ద్రాక్షని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. నల్ల ద్రాక్ష మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. నల్ల ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండ్లు రక్తంలో చక్కెరను తగ్గించడంలో మరియు అనేక వ్యాధులను నివారించడంలో కూడా సహాయపడుతుంది.

మన దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో నల్ల ద్రాక్ష ఎక్కువగా కనిపిస్తుంది. ఈ పండ్లు ఎక్కువగా ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలల మధ్య మార్కెట్‌లలో ఎక్కువగా లభిస్తాయి. నల్ల ద్రాక్షలో ఉండే రెస్వెరాట్రాల్ మరియు క్వెర్సెటిన్ గుండె ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.

**షుగర్ కంట్రోల్:** నల్ల ద్రాక్ష తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలిసందే. దీన్ని తినడం వల్ల షుగర్ కూడా అదుపులో ఉంటుంది. నల్ల ద్రాక్షలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఈ ఫైబర్‌లు చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మరియు ఇన్సులిన్ ఉత్పత్తిని కూడా మెరుగు పరుస్తుంది, దీని వల్ల శరీరంలో చక్కెర జీర్ణం అవ్వడం ప్రారంభం అవుతుంది. అంతేకాకుండా చక్కెరని కూడా నియంత్రణలో ఉంచుతుంది. కానీ, నల్ల ద్రాక్షలను ఎక్కువగా తినటం వల్ల రక్తంలో చక్కెరను పెంచుతుంది.

**కంటి చూపులో మెరుగుదల:** డయాబెటిస్ వ్యాధిగ్రస్తుల కంటి చూపుని మెరుగు పరచడంలో నల్ల ద్రాక్షలు సహాయపడతాయి. ఇటీవల విడుదలైన మీడియా నివేదికల ప్రకారం నల్ల ద్రాక్షలో రెటీనా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లుటీన్, జియాక్సంతిన్ అనే కెరోటినాయిడ్లు ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో కూడా సహాయ పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ కళ్లను లోపలి నుంచి ఆరోగ్యంగా ఉంచడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరచడంలో సహాయ పడుతుంది.

## వందే భారత్ రైలుకు అనకాపల్లిలో హాల్ట్ కల్పించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విశాఖ పట్నం నుండి సికింద్రాబాద్, సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు వందే భారత రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చ్యువల్ విధానంలో ప్రారంభం చేస్తుండడం చాలా సంతోషకరమైన విషయ మని. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా పర్యాటకంగా విధంగా ఎంతోమందిని ప్రయాణికులు అనకాపల్లి నుండి హైదరాబాదుకు ప్రయాణం చేస్తున్నారని, ముఖ్యంగా యలమంచిలి, నర్సీపట్నం, పాయకరావుపేట ప్రాంతాలకు అనకాపల్లి రైల్వే స్టేషన్ ప్రధాన స్టేషన్ ని కావున ఈ రైలును అనకాపల్లి రైల్వే స్టేషన్ నందు హాల్టు ఇవ్వవలసినదిగా కోరుతూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి రైల్వే బోర్డు చైర్మన్ జయవర్మ సిన్హా కి అదేవిధంగా సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ కు లేఖ రాయడం జరిగినది.

## వైసీపీ భారీ విజయంపై గురిపెట్టి దూకుడు పెంచిన స్థానిక శాసనసభ్యులు అలజంగి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వచ్చే 2024 సాధారణ ఎన్నికల్లో వైసీపీ అధినేత వైయస్ జగన్ సారథ్యంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ప్రతీ ఒక్క కార్యకర్త కూడా కీలక భూమిక పోషించి మన పార్వతీపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు మనం అంతా కూడా కష్టపడి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పురపాలక సంఘం, 23, 24 ,25వ పోలింగ్ బూత్ల పరిధిలో గల 20 , 21 వార్డుల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి 20వ వార్డులో గల సచివాలయం కన్వీనర్ నివాసం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించి వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి, వైసీపీ కి అత్యధిక పోలింగ్ ఎలా నమోదు చేయాలి అన్న అంశంలపై అందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగినది. బూత్ పరిధిలో గల ప్రతీ ఒక్క ఓటర్ నీ కూడా మనం నేరుగా కలుసుకుని మన జగనన్న ప్రభుత్వం వారికి చేసిన మేలును తెలియచేయడం పాటుగా మన భవిష్యత్ మరింత బాగుండాలి అన్నా, సంక్షేమ, అభివృద్ది పథకాలు మును ముందు కొనసాగాలన్నా అందరూ కూడా తప్పక వైయస్ జగన్ కి మద్దతుగా నిలిచి మన ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న విషయం అందరికీ తెలియచేసి మన 23, 24, 25వ పోలింగ్ బూత్ లో పూర్తి స్థాయిలో మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అందరికీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, సచివాలయం కన్వీనర్లు సామల లలిత, చందాన ఆనంద్, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవలస ప్రాంతం నుంచి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు భారీగా వైసీపీలో చేరిక



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి వైసీపీ ప్రభుత్వమే అన్న నమ్మకంతో స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. జోగారావు సారథ్యంలో పార్వతీపురం నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల నుంచి భారీగా వైసీపీలో కి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు పార్వతీపురం పురపాలక సంఘం కొత్తవలస ప్రాంతం పరిధిలో గల 5, 6, ,

7 వార్డుల నుంచి అధిక సంఖ్యలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన టీడీపి, జనసెన పార్టీల కార్యకర్తలు నేడు స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు సమక్షంలో పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ అందరూ కలిసి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని వచ్చే సాధారణ ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ గారిని గెలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో గుడివాడ రాంబాబు, గవర ప్రశాంత్, ఏం పవన్, జీ సందీప్, సువ్వాడ రవి, ఎస్ ప్రసాద్, చందక దిలీప్, ఎస్ గణేష్, బి ప్రశాంత్, కే కిషోర్, ఇంద్ర, మోహన్, దుర్గాప్రసాద్, రవి, సురేష్, పోలి నాయుడు లతో పాటు వారి కుటుంబ సభ్యులు పార్టీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పుల వీధిలో కొణతాలకు ఘన స్వాగతం

## దోపిడి పాలనకు అంతం పలకాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు వేల్పుల వీధి ప్రజలు ఘన స్వాగతం పలితాలు జరిగిన జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి రామకృష్ణ ప్రచారానికి విశేష స్పందన లభించింది ... ముందుగా గౌరీ పరమేశ్వరులను ఆయన దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు జనసేన పార్టీలో చేరారు వీరందరికీ కొణతాల రామకృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వేల్పులవీధి పురవీధుల్లో ఎన్నికల్లో విజయం చేకూర్చాలని కోరుతూ ఊరేగింపుగా వెళ్ళిన కొణతాలకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కొణతాల నాయకత్వం వర్ధిల్లాలి .. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.. అనంతరం వేల్పుల వీధి సీతారామ కళ్యాణం మండపంలో సమావేశం జరిగింది గరిక వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వాకడ శంకర్రావు వాకాడ కోటి వాకాడ బాబు తదితరులు ప్రసంగించారు .అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ తనను పవన్ కళ్యాణ్ మీ వద్దకు పంపించారన్నారు.. ఆయన నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు.. విమర్శలు సైతం స్వీకరించే గొప్ప వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్ ది అన్నారు రాష్ట్రం బాగుంటే చాలు పదవులు ముఖ్యం కాదు అనే నేపథ్యం కలిగిన నేత పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు మాఫియా పాలన దోపిడీ రాజ్యం పోవాలంటే జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావలసి ఉందన్నారు ..ప్రతి ఒక్కరూ నేనే పవన్ కళ్యాణ్ అనే ధోరణిలో పని చేయాలని సూచించారు.. తాడి రామకృష్ణ గల్లా కొండలరావు శ్రీరామదాసు గోవిందరాజు దూలం గోపీనాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'ప్లాటినమ్' జ్యువెలరీ ట్రెండ్‌ను బుక్‌మార్క్ చేయండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వసంతకాలం ఆరంభమైంది. ఫ్యాషన్ కు మెరుగులు దిద్దాల్సిన సమయం ఆసన్నమైంది. ఆభరణాల ట్రెండ్‌తో స్టైల్ ను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలి. ఈ ఏడాది అనగా 2024 అంతా ఈ కొత్త స్టైల్ ట్రెండ్‌లతో ప్రయోగాలు చేస్తోంది. ఆభరణాలు కేవలం అందాన్ని పెంచడం మాత్రమే కాదు. మానసిక స్థితిని వ్యక్తం చేయడానికి ఒక వేదికగా నిలుస్తుంది.

ఈ సందర్భంగా పీజీఐ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ మహిళల ఆభరణాల ల్యాండ్‌స్కేప్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జీవనశైలికి అనుగుణంగా సమకాలీన డిజైన్లు.. ఆధునిక మహిళలకు సరికొత్త విభాగాన్ని సృష్టించిందన్నారు. 2024లో ప్రామాణికతను కలిగి ఉండటం అనేది సెంటర్ స్టేజ్‌లో కొనసాగుతుందన్నారు. మహిళలు విలువైన లోహాలతో కూడిన ప్రత్యేక బోల్డ్ రంగులు, పాప్‌ను సూచించే ఆభరణాలతో సరదాగా ప్రయోగాలు చేస్తారన్నారు. సంస్కృతి, ఆర్ట్ డెకో ట్రెండ్‌లో ఇప్పటికే రన్‌వే సందడి చేస్తుందన్నారు. మణికట్టు దుస్తులు, ఉంగరాలు, నెక్‌వేర్‌లతో ప్రత్యేక శైలిని రూపొందించడానికి వివిధ ఆకారాలు, రంగులు మిళితం చేయడానికి, సరిపోల్చడానికి మహిళ లను ప్రోత్సహిస్తూ, స్టాకింగ్ అనేది ఇష్టమైనదిగా కొనసాగుతోందని తెలిపారు. శిల్ప మినిమలిజం నుంచి బోల్డ్ స్టాకింగ్ వరకు.. 2024 స్టైల్ మంత్రం ఒకరి కోర్కెలకు కట్టుబడి ప్రతి మూడ్ ని ప్రయోగాలు చేయడం, అందించడంపై ఉంటుందని తెలిపారు.

జ్యువెలరీ క్లోసెట్‌ను అప్‌డేట్ చేయడానికి అనేక ఎంపికల ద్వారా బ్రౌజ్ చేస్తున్నప్పుడు, ప్లాటినం ఆభరణాలు సంవత్సరానికి మీ స్టైల్ గేమ్‌ను ఏస్ చేయడానికి అనువైన ఎంపికగా ఉద్భవించాయన్నారు. అది బోల్డ్ స్టేట్‌మెంట్ పీస్‌లు అయినా లేదా తరచూ ధరించడానికి ఫంక్షనల్ డిజైన్‌లు అయినా, పీజీఐ ద్వారా ప్లాటినం ఎవారా నుంచి అద్భుతంగా రూపొందించిన ఇవి ప్రతి మానసిక స్థితి, సందర్భానికి ఏదో ఒకదాన్ని అందిస్తాయని తెలిపారు.

95 శాతం స్వచ్ఛమైన ప్లాటినమ్‌తో రూపొందించిన ప్లాటినం ఎవారా సంక్లిష్టంగా ప్లాటినం ఆభరణాల సూక్ష్మమైన తెల్లని మెరుపు, కొత్త రూపాలతో ప్రయోగాలు చేయడం, కొత్త ట్రెండ్‌లను ప్రయత్నించడం లేదా మీ రోజువారీ పరిపూర్ణ ఆభరణాల సేకరణకు జోడించడం ద్వారా మీ స్టైల్ ను తదుపరి స్థాయికి తీసుకు వెళతామని హామీ ఉంటుందన్నారు.

## విస్తృతంగా దత్తత అధికారుల అవగాహన సదస్సులు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రిజం 10 దత్తత అధికారుల అవగాహన సదస్సులు ఆదివారం విస్తృతంగా జరిగాయి. వివిధ మండలాల ప్రత్యేక అధికారులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అవగాహన సదస్సులో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మండల అధికారులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాధరావు సీతంపేట, పాలకొండలలో పాల్గొనగా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె రామచంద్ర రావు సాలూరు, పాచిపెంటలలో, డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు పార్వతీపురంలో, ప్రోగ్రాం అధికారి డా ఎం వినోద్ కురుపాం లలో పాల్గొన్నారు. ఆరోగ్యకర సమాజ స్థాపన ధ్యేయంగా జిల్లాలో ప్రిజమ్ 10 ను అమలు చేయడం జరుగుతుందన్నారు. పది సంవత్సరాల లోపు వయస్సు పిల్లల్లో మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి ఉందన్నారు. ప్రతీ తల్లీ ప్రతీ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని, ఏ ఒక్క తల్లి బిడ్డ రక్తహీనత వలన జిల్లాలో మాతృ, శిశు మరణాలు సంభవించ కూడదని పేర్కొన్నారు. అవగాహన సదస్సులో ప్రిజం-10 లో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలాలని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే రేషన్ లబ్దిదారులు మాత్రమే తినాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి తక్షణం నమోద చెయ్యాలనీ, రక్త హీనత గల బాలింతలు, చిన్నారులు, తక్కువ బరువు గల చిన్నారులు, వయస్సుకు తగ్గ ఎత్తు లేని చిన్నారులను గుర్తించాలని అధికారులు ఆదేశించారు. రక్త హీనత గల వారికి సమయానుసారంగా హీమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని సూచించారు. మండలంలో రక్త హీనత గల వాటిని గుర్తించి వారి పర్యవేక్షణకు విధిగా దత్తత అధికారిని నియమించాలని పేర్కొన్నారు. దత్తత అధికారుల నెలలో కనీసం మూడు సార్లు సందర్శించాలని, హీమోగ్లోబిన్ స్థాయి పరిశీలనతో పాటు వారికి అందిస్తున్న పౌష్టిక ఆహారం, మందులు లబ్దిదారులు మాత్రమే తీసుకుంటున్నారా ? లేదా కుటుంబ సభ్యులు కూడా భాగస్వామ్యం అవుతున్నారా పరిశీలించాలని అన్నారు. పరిశీలించిన అంశాలను డైరీలో నమోదు చేయాలని, మరోసారి సందర్శన సమయంలో వ్యత్యాసాలను గమనించాలని చెప్పారు. ఈ సమావేశాల్లో వైద్యాధికారులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజి హెచ్ స్కూల్ 1978 ,79 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని ఎం జి హెచ్ (చిన్న) హైస్కూల్లో చదువుకున్న 1978 -79, పదవ తరగతి బ్యాచ్ సుమారు 150మంది తమ కుటుంబ సభ్యులతో అనకాపల్లిలో శ్రీనివాస కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. 46 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలుసుకోవడం మాటలతో చెప్పలేని ఆనందంగా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అన్నారు. ఒక రినొకరు ఆప్యాయంగా పలకరించుకొని కుటుంబ సభ్యులు వివరాలను తెలుపుకున్నారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు నిండిన తోటి విద్యార్థుల కు షష్ఠపూర్తి కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకత .

ఈ కార్యక్రమం బీఎస్ ఎం కె జోగినాయుడు ,కే వి ఎస్ ప్రకాష్ ,దొడ్డి జగదీశ్వరరావు కాండ్రేగుల శంకరరావు ,మధు , పీలా అచ్యుత రామారావు ల ఆధ్వర్యంలో జరిగింది.

## మన దేశంలో " అశోక చక్రవర్తి " జయంతి ఎందుకు జరుపుకోరు?

ఎంత ఆలోచించినా "సమాధానం" దొరకలేదు కదా!

మీరు ఈ " చారిత్రక విషయాలను " కూడా పరికించండి!

అశోక చక్రవర్తి తండ్రి పేరు - బిందుసార గుప్త, తల్లి పేరు - సుభద్రణి ప్రపంచవ్యాప్తంగా ఉన్న చరిత్రకారులు "గొప్ప చక్రవర్తి" అని పిలుచుకునే " అశోక చక్రవర్తి " యొక్క రాజ చిహ్నం ' అశోక చక్రం " ను భారతీయులు తమ జెండాలో ఉంచారు.

"చక్రవర్తి" రాజ చిహ్నం " చార్ముఖి సింహం"ను భారతీయులు "జాతీయ చిహ్నం"గా పరిగణిస్తారు మరియు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు మరియు "సత్యమేవ జయతే" ని స్వీకరించారు.

అశోక చక్రవర్తి పేరు మీద ఉన్న సైన్యం యొక్క అత్యున్నత యుద్ధ గౌరవం "అశోక చక్రం". ఇంతకు ముందు లేదా తర్వాత ఇలాంటి రాజు లేదా చక్రవర్తి లేరు"...

"అఖండ భారత్" (నేపాల్, బంగ్లాదేశ్, మొత్తం భారతదేశం, పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్) యొక్క విస్తారమైన భూభాగాన్ని ఒంటరిగా పాలించిన చక్రవర్తి.

అశోక చక్రవర్తి కాలంలో "23 విశ్వవిద్యాలయాలు" స్థాపించబడ్డాయి.ఇందులో తక్షశిల, నలంద, విక్రమశిల, కాందహార్ మొదలైనవి ప్రముఖమైనవి.

ప్రపంచనలుమూలల నుంచి విద్య నభ్యసించడానికి ఇక్కడికి వచ్చేవారు.

"చక్రవర్తి" పాలనను ప్రపంచంలోని మేధావులు మరియు చరిత్రకారులు భారతీయ చరిత్రలో అత్యంత "స్వర్ణయుగ కాలం "గా పరిగణిస్తారు.

"అశోకచక్రవర్తి" యొక్క పాలనలో భారతదేశం "విశ్వ గురువు". గా భాసిల్లింది.

భారతదేశం " బంగారు పక్షియై " పరిఢవిల్లింది. ప్రజలందరూ సంతోషంగా మరియు వివక్ష లేకుండా ఉన్నారు.

వీరి హయాంలో అత్యంత ప్రసిద్ధ హైవే " గ్రేడ్ ట్రంక్ రోడ్ " వంటి అనేక హైవేలునిర్మించబడ్డాయి.

2,000 కిలోమీటర్ల మేర మొత్తం "రోడ్డు"కి ఇరువైపులా చెట్లు నాటబడ్డాయి. "సరస్సులు" నిర్మించబడ్డాయి.

జంతువుల కోసం కూడా తొలిసారిగా " వైద్యగృహాలు " (అసుపత్రులు) ప్రారంభించ బడ్డాయి.చంపడం ఆగిపోయింది.

అలాంటి " గొప్ప చక్రవర్తి అశోకుని " జన్మదినాన్ని తన దేశమైన భారతదేశంలో ఎందుకు జరుపు కోలేదు??

లేదా ...... సెలవు దినంగా ఎందుకు ప్రకటించలేదు?

ఈ జన్మదిన వేడుకలు జరుపుకోవాల్సిన పౌరులు తమ చరిత్రను మరచిపోవడం బాధాకరం, తెలిసిన వారు ఎందుకు జరుపుకోకూడదో తెలియడం లేదు??

గెలిచినవాడు చంద్రగుప్తుడు అని కాకుండా "గెలిచినవాడు అలెగ్జాండర్" ఎలా అయ్యాడు??

చంద్రగుప్త మౌర్యుని ప్రతాపం చూసి అలెగ్జాండర్ సైన్యం యుద్ధానికి నిరాకరించిందని అందరికీ తెలుసు.

చాలా ఘోరంగా వారి నైతికత దెబ్బతింది మరియు అలెగ్జాండర్ " వెనుదిరగవలసి వచ్చింది. ".

ఈ " చారిత్రక తప్పిదాన్ని " సరిదిద్దడానికి మనమందరం కలిసి ప్రతిజ్ఞ చేద్దాం.?

## ప్రకృతి వ్యవసాయంలో రైతుల విజయం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రకృతి వ్యవసాయంలో రైతులు విజయం సాధిస్తున్నారని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రాబర్ట్ పాల్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ, రైతు సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన రైతు నుండి వినియోగదారునికి నేరుగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాబర్ట్ పాల్ మాట్లాడుతూ పల్లెలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే వ్యవసాయమే కారణమన్నారు. కొంతమంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు.ప్రకృతి వ్యవసాయం,ప్రకృతి సేద్యం గత కొంత కాలంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

రసాయన సేద్యంతో నష్టపోయిన రైతులు, ప్రకృతి వ్యవసాయం చేయడంలో లాభాలు ఆర్జిస్తున్నారన్నారు.

ప్రకృతి వ్యవసాయం అతి తక్కువ ఖర్చుతో గో- ఆధారిత సహజ ఎరువులు, మిశ్రమాలతో, ప్రకృతిలో సహజంగా దొరికే వనరులతో కషాయాలు, నూనెలు తయారు చేసుకుని, భూసారాన్ని పెంచుకుంటూ, చీడపీడల్ని నివారించుకుంటూ అధిక దిగుబడులతో పాటు పర్యావరణాన్ని కాపాడుకుంటూ వినియోగదారులకు నాణ్యమైన రసాయన రహిత ఆహారాన్ని రైతులు అందిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఈ శిభిరంలో రైతులు ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా పండించిన బియ్యం, మిల్లెట్స్,బెల్లం,కూరగాయలు మొదలైనవి విక్రయిస్తారన్నారు.


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి వివిధ పథకాలు ప్రకటించాయని, వివిధ శాఖల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన ముఖ్య సూత్రాలు, రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఆచరించాల్సిన ముఖ్య విధానాలను అమలులోకి తెచ్చిందని రాబర్ట్ పాల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ జిల్లా అధికారి పి. షణ్ముఖరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంఆర్వో నియామకంపై దుమారం

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ జిల్లా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పోటీచేస్తారని ఏడాది నుంచి ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో అధికారపార్టీ కొన్నాళ్ల క్రితమే పెద్ద పన్నాగానికి తెరతీసింది. ఇక్కడ తమకు అనుకూలమైన అధికారులను ఎన్నికల విధుల్లో నియమించుకునేందుకు పావులు కదిపింది. పిఠాపురం నియోజకవర్గానికి ఆర్వో, ఈఆర్వోల నియామకం విషయంలో పెద్ద ఎత్తుగడే వేసింది. ఈఆర్వోగా కుడా వైస్ చైర్మన్ కె.సుబ్బారావును, ఆర్వోగా సంయుక్త కలెక్టర్‌ను నియమించాలని కలెక్టరేట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపారు. అన్ని నియోజకవర్గాలకూ ఈఆర్వోగా పనిచేసిన అధికారే రిటర్నింగ్ అధికారిగా ఉండగా, ఇక్కడ మాత్రం ఈఆర్వో, రిటర్నింగ్ అధికారులను వేర్వేరుగా నియమించారు.

ఐఏఎస్‌ల బదిలీల్లో ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రంపచోడవరం ఐటీడీఏ పీవో, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేసిన సీపీ ప్రవీణ్ ఆదిత్యను కాకినాడ జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియమించారు.



దీంతో ఆయన పిఠాపురం రిటర్నింగ్ అధికారి(ఆర్వో)గా విధులు నిర్వహిస్తున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని జనసేన పార్టీ లీగల్‌సెల్ ప్రతినిధులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనాకు ఫిర్యాదుచేశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగేళ్లు పనిచేసిన అధికారిని ఇదే జిల్లాలో జేసీగా, పిఠాపురం ఆర్వోగా నియమించడం నిబంధనలకు విరుద్ధమని జనసేన ఆరోపిస్తోంది. పవన్‌కల్యాణ్ జిల్లాలో ఎక్కడి నుంచి పోటీచేసినా ఓడిస్తానని ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఒక ఎమ్మెల్యే ప్రకటించడం, ఎన్నికల అధికారుల నియామకంలో నిబంధనలు ఉల్లంఘించడం చూస్తుంటే.. పిఠాపురంపై అధికారపార్టీ పూర్తిస్థాయిలో దృష్టి సారించిందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది. మరోవైపు ఈ నియోజకవర్గంలో తప్పుడు ఫాం-7లు పెట్టినందుకు గతంలో 14 మంది వైకాపా నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆరోపణలు ఉన్నా..: పిఠాపురం ఈఆర్వోగా పనిచేసిన కుడా వైస్‌ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ కె.సుబ్బారావు ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ జరుగుతున్నప్పుడు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ నాగ నరసింహారావుకు బాధ్యతలు అప్పగించారు. కాకినాడ ఈఆర్వోగా ఆయన అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అలాంటి అధికారికి పిఠాపురం బాధ్యతలు అప్పగించడం కుట్రలో భాగమేనని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు.

# ఎయిర్‌టెల్‌లో 2 ప్రీపెయిడ్ ప్లాన్ల ధర పెంపు




ప్రముఖ దేశీయ టెలికాం సంస్థ భారతి ఎయిర్‌టెల్ రెండు ప్రీపెయిడ్ ప్లాన్ల ధరలను పెంచింది. ఒక్కో యూజర్‌పై వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవటంలో భాగంగానే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రూ.118, రూ.289 ప్లాన్ల ధరలు ఇప్పుడు వరుసగా రూ.129, రూ.329కి చేరాయి. ఈ మేరకు ఎయిర్‌టెల్ వెబ్‌సైటు, మొబైల్ యాప్‌లో మార్పులు చేశారు.

రూ.129 ప్లాన్..ఎయిర్‌టెల్ రూ.129 ప్లాన్ ఓ డేటా వోచర్. 12 జీబీ డేటా లభిస్తుంది. దీని కాలపరిమితి బేస్ ప్లాన్ గడువుతో ముగుస్తుంది. కావాలంటే ఒక్క రోజులోనైనా ఈ డేటా మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇంతకు మించి ఈ ప్లాన్‌లో ఇతర ప్రయోజనాలేమీ లేవు. ధరలు పెంచటంతో ఒక్కో జీబీపై వెచ్చించే మొత్తం రూ.9.83 నుంచి రూ.10.75కు చేరింది.

రూ.329 ప్లాన్..గతంలో ఈ ప్లాన్ ధర రూ.289. దీని వ్యాలిడిటీ 35 రోజులు. 4జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాలింగ్, 300 ఎసెమ్మెస్‌లు వస్తాయి. ఎలాంటి అదనపు ఛార్జీ లేకుండానే అపోలో 24/7 సర్కిల్ సబ్‌స్క్రిప్షన్, ఉచిత హలోట్యూన్స్, వింక్ మ్యూజిక్ వంటి ఎయిర్‌టెల్ థ్యాంక్స్ ప్రయోజనాలు లభిస్తాయి. తాజా ధర సవరణతో ఒక్కో రోజు ఈ ప్లాన్‌పై వెచ్చించే మొత్తం రూ.8.25 నుంచి రూ.9.4కు చేరింది. డేటా విరివిగా అవసరం ఉండేవారికి ఈ ప్లాన్ సరిపోదు.

## తెదేపాలో ఎంపీ మాగుంట



ఒంగోలు: త్వరలో తెదేపాలో చేరతానని వైకాపా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రకటించారు. తన కుమారుడు రాఘవరెడ్డి కూడా ఆ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని చెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌తో చర్చించి చేరిక తేదీని నిర్ణయిస్తామన్నారు. ఒంగోలులో మీడియాతో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు విశ్రాంతి తీసుకుంటున్నట్లు చంద్రబాబుతో చెప్పానన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా నుంచి తన కుమారుడు పోటీ చేస్తారని శ్రీనివాసులురెడ్డి తెలిపారు. తెదేపా-జనసేన-భాజపా కలిసి పనిచేయడం శుభపరిణామమని చెప్పారు. వైకాపాకు మాగుంట ఇటీవల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# నకిలీ పోలీసు వలలో మరో ఏడుగురు బాధితులు

పెందుర్తి, : నగరంలో ఇటీవల సంచలనం రేపిన నకిలీ పోలీసు బాధితులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారు. రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రమేశ్‌కుమార్ అనే నకిలీ పోలీసు పలువురి నుంచి డబ్బులు వసూలు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నగర కమిషనరేట్ పరిధిలోని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ప్రాంతానికి చెందిన ఏడుగురు బాధితులు ఆదివారం పెందుర్తి పోలీసులను ఆశ్రయించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి తమ వద్ద నుంచి రూ.70 లక్షల వరకు కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు పెందుర్తి సీఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

# రాళ్ల గుట్టల మధ్య మోసుగంటి సుబ్రహ్మణ్యం(43) అనుమానాస్పద మృతి

డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు సమీప జగ్గన్నపేట గ్రామానికి చెందిన మోసుగంటి సుబ్రహ్మణ్యం(43) అలియాస్ జాన్ ఎంపీపీ కాలనీలో ఒంటరిగా నివసిస్తున్నారు. 13 ఏళ్ల క్రితం వివాహం జరిగినా భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా మూడేళ్ల క్రితం విడాకులు తీసుకున్నారు. వీరి కుమారుడు ప్రస్తుతం తల్లితో ఉంటున్నాడు. పెళ్లయ్యాక సుబ్రహ్మణ్యం దుబాయ్ వెళ్లి నాలుగేళ్ల తర్వాత తిరిగొచ్చారు. ప్రస్తుతం సొంతంగా కారు నడుపుతూ జీవిస్తున్నారు. కొంత కాలంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. అతడి చరవాణి వాట్సప్ స్టేటస్‌లో శనివారం అర్ధరాత్రి 1 నుంచి 2 గంటల మధ్య మనశ్శాంతి లేని వారికి శాంతి చేకూరాలంటే యెహోవా సన్నిధి అవసరమనేలా రెండు స్లోగన్లు అలాగే ఈనెల 8వ తేదీన చేతి మణికట్టు కోసుకొని ఆత్మహత్యాయత్న చిత్రాలు ఉన్నాయి. వాటి ఆధారంగా ఇది ఆత్మహత్య అయి ఉండొచ్చంటూనే, హత్య కోణంలోనూ పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి సీఐ జి.గోవిందరావు దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు. ఘటనా స్థలంలో క్లూస్ టీం వేలిముద్రలు సేకరించింది. అక్కడే రెండు మద్యం సీసాలు, చెప్పులు ఉన్నాయి.

అనుమానాలు ఎన్నో: మృతదేహం ఉన్న చోట రాళ్ల గుట్టలు చెక్కు చెదరకుండా ఉన్నాయి. ఒంటిపై పెట్రోల్ పోసుకుని మంట పెట్టుకుంటే వచ్చే బాధకు అటూ ఇటూ పరుగెత్తిన ఆనవాళ్లు కూడా లేవు. కాలికి చిన్న గాయమేఉంది. ఘటనా స్థలంలోని మృతుడి కారు పోలీసులు వచ్చేసరికే స్టార్ట్ చేసి ఉంది. దీంతో ఇతడ్ని ఎవరైనా చంపేసి మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చేశారా..అనే అనుమానాలూ లేకపోలేదు. ఈ ఘటనపై



పోలీసులకు సమా చారం అందిన కొద్ది సేపటికే ఈ కారు నగరంలోని కొన్ని ట్రాఫిక్ కూడళ్లు దాటినట్లు పలు చిత్రాలు

# 3 పార్టీల సఖ్యత..



తెలుగుదేశం, జనసేన కూటమికి కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా కూడా జతకూడింది. మూడు పార్టీలు జట్టుగా సార్వత్రిక సంగ్రామంలో హిట్టు కొట్టడానికి సిద్ధమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కూటమి బలపడుతుండడంతో ఆయా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపవుతోంది. అధికార పక్షాన్ని దీటుగా ఎదుర్కొవడానికి అస్త్రాలను సన్నద్ధం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో 2014 ఫలితాలు మించి సాధిస్తామని తెదేపా, జనసేన, భాజపా నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే అభ్యర్థులు ప్రకటించిన స్థానాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మిగిలిన స్థానాలపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. టికెట్ ఎవరికి ఇచ్చినా కలిసికట్టుగానే పోరాడాలని పార్టీ అధినేతలు ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ మేరకు నేతలు కూడా సన్నద్ధమై కార్యకర్తలను సిద్ధం చేస్తున్నారు. నిన్న, మొన్నటి వరకు పొత్తులు కుదరకుండా అధికారపార్టీ కుయుక్తులు పన్నినా విపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం వారిలో కలవరం మొదలైంది. సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తున్నా వాటిని తెదేపా, జనసేన పక్షాలు తిప్పికొడుతున్నాయి.

గత ఎన్నికల్లో వైకాపా ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చింది. నిరంకుశ పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది. ప్రశ్నించేవారిపై కేసులు పెట్టించింది.. దాడులకు దిగింది. ప్రజాధనంతో వాలంటీర్లు పేరుతో ప్రైవేటు వ్యవస్థను పెట్టుకుని పార్టీ ప్రచారం చేసుకుంటుంది. రానున్న ఎన్నికల్లో అక్రమాలకు ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగానే విపక్ష ఓటర్లను తొలగించడం, అనర్హుల ఓట్లను చేర్చి సవాల్ విసురుతున్నారు. వీరి ఆగడాలను ఎదుర్కోవడానికి క్షేత్రస్థాయిలో బలంగా ఢీకొట్టడానికి ఉమ్మడి వ్యూహం అవసరమని మూడు ప్రధాన పార్టీలు కలిసి సై అంటున్నాయి. వీరి బంధం కొత్తదేమీ కాదు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 2014లోనూ తెదేపా, భాజపా, జనసేన కలిసే తలపడ్డాయి. నాడు జనసేన తరపున ఎవరూ పోటీలో నిలవకుండానే మద్దతునిచ్చారు. దీంతో భాజపా, తెదేపాలు బరిలో నిలిచి విజయదుందుభి మోగించాయి. మళ్లీ ఈ మూడు పార్టీలు కలిసి వస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తుతోంది.

**పోటీ ఎవరైనా ఉమ్మడి విజయం..**

ఇప్పటికే నర్సీపట్నం, పాయకరావుపేట, అరకు, అనకాపల్లి, స్థానాలకు తెదేపా, జనసేన అభ్యర్థులను ప్రకటించాయి. నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడు శంఖారావం పేరుతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. పాయకారావుపేటలో అనితమ్మ పల్లె పలకరింపు పేరుతో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. అనకాపల్లిలో జనసేన అభ్యర్థిగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ బరిలోకి దిగుతున్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావును కలిసి మద్దతు కూడగట్టుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా జనసేనకు మద్దతు తెలపడమే కాకుండా ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని చెప్పారు. అరకులోయలో దొన్నుదొర జోరుగా ప్రచారం చేస్తున్నారు. మిగతా స్థానాల్లో తెదేపా, జనసేన కూటమి తాజాగా భాజపా తోడవ్వడంతో ఇప్పుడు ఆ పార్టీ నుంచి ఆశావహులు టికెట్లను ఆశిస్తున్నారు. అరకు, అనకాపల్లి పార్లమెంటు స్థానాలను కోరినట్లు తెలుస్తోంది. ఎలమంచిలి దాదాపు జనసేనకు కేటాయించినట్లేనని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో మిగతా స్థానాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**స్వాగతిస్తున్న ప్రజలు**

తెదేపా, జనసేన, భాజపాల కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారని తెదేపా జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెదేపా, జనసేన కలిస్తేనే వైకాపాకు వణుకు పట్టుకుందని, ఇప్పుడు భాజపా చేరంతో వారికి నిద్రపట్టడం లేదన్నారు.

# పట్టాలు తప్పిన పాసింజర్



కొత్తవలస: విజయనగరం జిల్లా కొత్తవలస రైల్వే స్టేషన్ సమీపంలో విశాఖపట్నం- భవానీపట్నా (ఒడిశా) పాసింజర్ రైలు ఆదివారం రాత్రి పట్టాలు తప్పింది. విశాఖపట్నంలో సాయంత్రం 6 గంటలకు బయలుదేరిన రైలు(08504) కొత్తవలస రైల్వే స్టేషన్‌కు రాత్రి 6.47 గంటలకు చేరింది. స్టేషను దాటాక 852/14ఏ కిలోమీటరు వద్ద రాత్రి 7.10గంటలకు రూట్ నం.2 లోకి ప్రవేశిస్తుండగా ఇంజిన్ పట్టాలు తప్పి ఆగిపోయింది. డౌన్‌లైను నుంచి మిడిల్ డౌను లైనులోకి మారుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో రైలు తక్కువ వేగంతో వెళ్లడం.. ప్రమాదాన్ని లోకోపైలట్ గుర్తించడంతో వెంటనే వేగాన్ని నియంత్రించారు. పట్టాలు తప్పిన ఇంజిన్ వెనుక ఉన్న సెకండ్ క్లాస్ బోగీ, లగేజీ కోచ్‌లు ఒకదానికొకటి ఢీకొని స్వల్ప నష్టం జరిగింది. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అధికారులు పునరుద్ధరణ చర్యలు ప్రారంభించారు.

**జాతర ఆదాయం 16 లక్షలు పై చిలుకు**

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లా చీమలపాడు పంచాయతీ కల్యాణ లోవ గ్రామం లా వెంచేసి ఉన్న శ్రీ కళ్యాణ పోతురాజు బాబు అలయం లా ప్రతి యేటా శివరాత్రి మొదలు కొని అమావాస్య వరకు 3రోజులు పాటు జాతర జరపడం అనవాయితీ గా వస్తున్న ఆచారం ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా కళ్యాణ పోతురాజు బాబు వారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవాదాయ ధర్మదాయ శాఖ అందించిన సమాచారం ప్రకారం ఈ సంవత్సరం కానుకలు రూపం లొ 8.29 లక్షలు, ప్రసాదలు విక్రయం ద్వారా 2.73 లక్షలు, తల నీలాలు, కొబ్బరిచిప్పలు వేలం ద్వారా 1.68 లక్షలు సర్వ దర్శనం,

## ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక దర్శనం టికెట్స్ విక్రయం ద్వారా 3.75:లక్షలు ఆదాయం వచ్చిందన్నారు.మొత్తం కలిపి 16.47 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు, గత ఏడాది కంటే ఈ సంవత్సరం రూ 1,86,979 పెరిగిందని ఈ ఓ ఆశ కిరణ్మయి చెప్పారు.ఈ సంవత్సరం స్వామి వారి దర్శనం కి మూడు రోజులు కలిపి సుమారు 2లక్షలు పై బడి భక్తులు స్వామి వారి దర్శనం చేసుకున్నట్టు దేవాదాయ ధర్మ దాయ శాఖ వారు తెలిపారు.భక్తులు కి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, త్రాగు నీరు, వైద్య సదుపాయం, అన్న ప్రసాద కౌంటర్లు, ఫైర్ సిబ్బంది, దేం వద్ద గజ ఈత గాళ్ళను సంబందిత అధికారులు ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నారు.

# జగనన్నకు చెబుదాంకు 100 అర్జీలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాంకు కార్యక్రమానికి 100 అర్జీలు అందాయి. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిత, ఇన్ ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు,ఎల్విన్ పేట ఎస్.డి. సి( ట్రైబల్ వెల్ఫేర్) ఆర్. వి. సూర్యనారాయణ లతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్జేల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

సాలూరు మండలం జిల్లేడువలస పంచాయతీ పరిధిలోగల గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక అనా రోగ్యంతో ఉన్నవాళ్లను ఆసుపత్రికి తీసుకువెళ్లే సౌకర్యం లేక ప్రాణాలు పోతున్నాయని, రోగులను డోలి మీద మోసి ఆస్పత్రికి తీసుకొని వెళ్ళవలసి వస్తున్నదని అందువల్ల జిల్లేడువలస పంచాయతీలో పరిధిలోగల గ్రామాలకు రహదారులను మంజూరు చేయాలని ఎస్.అప్పారావు, గ్రామస్తులు కోరారు.

పార్వతీపురం పట్టణం మేదర వీధిలో పాత కరెంటు స్తంభాలు తుప్పు పట్టాయని, సరిపడ కరెంట్ స్తంబాలు లేక ఒకే స్తంభానికి ఎక్కువ లైన్లు అమర్చి ఉండడం వలన సర్వీస్ వైర్లు తెగిపోతున్నాయని, అదనపు స్తంబాలను ఏర్పాటు చేయాలని, మేదర వీధిలో ఉన్న కాలువ పూర్తిగా మట్టితో కప్పబడిపోయిందని దానివ లన వ్యర్థ నీరు వీధిలోకి వస్తుందని దానిని బాగుచేయించాలని పి. శ్రీనివాసరావు దరఖాస్తు అందజేశారు.

సీతంపేట మండలం తాబేలువలస గ్రామానికి రోడ్డు సదుపాయం లేక విద్య వైద్యానికి, రవాణా సదుపాయానికి ఇబ్బందిగా ఉందని గ్రామానికి సిసి రోడ్ మంజూరు చేయాలని ఎం.లక్కాయి, గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.

గుమ్మలక్ష్మీపురం మండలం రెల్ల గ్రామంలోఎస్.టి పెదవీధికి, టిక్కబాయి గ్రామానికి కరెంట్ లైన్ ఇప్పించాలని కె.దీనమయ్య అర్జీ అందజేశారు.

గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 63/1 యందు అక్రమ శాశ్వత నిర్మాణాలను నిలుపుదల చేయాలని కె. సుమతి అర్జీ అందజేశారు.


పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామానికి చెందిన జి. దమయంతి హౌసింగ్ బిల్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

బలిజపేట మండలం అజ్జాడ గ్రామానికి చెందిన జి. కృష్ణమూర్తి పీఎం కిసాన్ మంజూరు చేయాలని కోరారు.

కొమరాడ మండలం విక్రంపురం గ్రామానికి చెందిన కె.శారద పెన్షన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.

గరుగుబిల్లి మండలం సన్యాసి రాజుపేట గ్రామానికి చెందిన ఎ. రామారావు సదరం ఇప్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి బి. జగన్నాథం, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. కె రామచంద్ర రావు , గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డా కొయ్యాన అప్పారావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమ నిధికి సీఎల్ఏ బ్యాంకు రూ.లక్ష విరాళం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ సైనికుల సంక్షేమం కోసం రూ.1,00,000/-ల విలువ గల చెక్కును కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బి. రామారావు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కు సోమవారం అందజేశారు. కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ సిబ్బంది తరపున రూ.1లక్ష విరాళాన్ని అందజేస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ జేసీకి తెలియజేశారు. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మాజీ సైనికుల సంక్షేమం కోసం విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చిన సంగతి విధితమే. అందులో భాగంగా తమ వంతుగా లక్ష రూపాయల విరాళాన్ని అందించామని జేసీకి బ్రాంచ్ మేనేజర్ వివరించారు.

కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. సత్యానందం, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్య బద్ధంగా వ్యవహరించి ఎన్నికలకు వెళ్ళాలి




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల బాండ్ల వివరాలు బయట పెట్టాలని కోరుతూ ఈరోజు సిపిఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జరిగిన నిరసన లో భాగంగా నక్కపల్లిలో స్టేట్ బ్యాంక్ వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన, అప్రజాస్వామిక మైన ఎన్నికల బాండ్ల ను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ అఖిలభారత కమిటీ సుప్రీంకోర్టు కోర్టు లో వేసిన కేసు పై గత నెలలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు కోర్టు ఎన్నికల బాండ్లను రద్దు చేయాలని తీర్పు ఇచ్చింది.ఆ ఎన్నికల బాండ్ల వివరాలును మార్చి మూడవ తేదీ నాటి కి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయానికి ఆదేశించారు.ఎన్నికల కమీషనర్ మార్చి పదమూడవ తేదీ నాటికి ఆ ఎన్నికల బాండ్లు ఏయే పార్టీలకు, ఏయ్ కంపెనీ ఎంత వరకు ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు ఇచ్చారో బహిర్గతం చేయాలని ఆదేశించారు ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ కంపెనీలు వద్ద అత్యంత మొత్తం లో విరాళాలు పొందిన బిజేపి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పై వత్తిడి చేసి ఆ వివరాలు జూన్ నెలాఖరు వరకు బయట పెట్టకుండా అడ్డుకునేందుకు చూస్తున్నారని తెలిపారు 2017-2018 ఆర్థిక సంవత్సరం నుండి 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు 30 దఫాలు గా 16,518 కోట్లు రూపాయలు విలువ చేసే బాండ్లు ను కార్పొరేట్ కంపెనీలు వివిధ రాజకీయ పార్టీల కు విరాళాలు ఇవ్వగా అందులో 6,565 కోట్లు రూపాయలు బిజేపీ కే దక్కాయి ఈ విధంగా కార్పొరేట్ ల వద్ద నుండి అక్రమంగా విరాళాలు పొంది దేశ సంపదను క్విడ్ ప్రో కో పద్ధతులో కార్పొరేట్ కంపెనీలకు అమ్మడం, ప్రైవేటీకరణ చేయడం చేసి,ఆ విరాళాలు రూపంలో వచ్చిన డబ్బులతో ఎన్నికల్లో విపరీతంగా ఖర్చు చేసి, ప్రత్యర్థి పార్టీలు వారు ని పార్టీ లు ఫిరాయింపులు చేయించడం, నాయకులను కొనుగోలు చేయడం చేసి రాజ్యాంగాన్ని, ఎన్నికల నిబంధనలు పూర్తి గా ఉల్లంఘించి దేశ వ్యాప్తంగా బిజేపి విస్తరణకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటిస్తే బిజేపి బండారం బట్టబయలు అవుతుందని తెలిపారు దేశ వ్యాప్తంగా 48 కోట్లు ఖాతాదార్లు ఉండి, అత్యంత డిజిటలైజేషన్ తో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విధంగా ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించడానికి జూన్ వరకు సమయం అడగటం సమంజసం కాదని, బిజేపి వత్తిడి కి లొంగకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉండాలని, సుప్రీంకోర్టు ఆదేశాలు వెంటనే పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కె.భూలోక బి.నూకరాజు, సిహెచ్.సోమేష్, ఎం.లోవరాజు, ఎం.బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2019 ఏప్రిల్ నుండి కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్లు వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేసారు.

దేశవ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల వద్ద నిరసనలు చేపట్టాలని సిపిఎం కేంద్ర పిలుపు మేరకు సోమవారం విశాఖపట్నం పాత జ్కైలురోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్ ప్రధాన బ్రాంచ్ ఎదుట సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ధర్నా చేపట్టింది.

ఈ సందర్భంగా ఎం.జగ్గునాయుడు పాల్గొని మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం మార్చి 6 నాటికి ఎన్నికల బాండ్లు ఎవరు ఎంత కొనుగోలు చేసారో వాటి వివరాలు ఎన్నికల కమీషన్ ఇచ్చి వాటిని మార్చి 13 కల్లా ఎన్నికల కమీషన్ బహిర్గతం చేయాలని గత నెల 15వ తేదీన సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఎస్.బి.ఐ చ్కెర్మెన్ బేఖాతరు చేయడం, కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోవడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎస్.బి.ఐ ఈ వివరాలు 21రోజుల్లో ఇవ్వలేమని 116రోజులు అంటే జూన్ 30 నాటికి గడువుకావాలని మార్చి 4న కోరడం సిగ్గుచేటు. కేవలం కేంద్ర బిజెపి ప్రభుత్వానికి భయపడి ఎన్నికల తరువాత ప్రకటిస్తామని చెప్పడమంటే సుప్రీంకోర్టు ఆదేశాలను తుంగలోతొక్కడేమనన్నారు. రోజుకు 48కోట్ల సాధారణ ఖాతాలను నిర్వహిస్తున్న ఎస్.బి.ఐ కేవలం 22వేల ఖాతల వివరాలను తెలియజేయడానికి 116 రోజులు గడువు ఎందుకని ప్రశ్నించారు. పైగా మోడీ ప్రభుత్వం ఒక డిజిటల్ ఇండియా అంటోందన్నారు. అలాగే ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసినవారి వివరాలు ఎప్పటికప్పుడు డిజిటల్కైజ్ చేయబడతాయి. కొనుగోలు చేసిన బాండ్లను ఇంకో బ్యాంకులో వేసుకొని నగదుగా మారాలంటే డిజిటల్కైజ్ లేకుండా ఎలాసాధ్యమన్నారు.

22వేల బాండ్లు ద్వారా 8970 కోట్లు కొనుగోలు చేస్తే అత్యధిక బాండ్లు ద్వారా 6566 కోట్లు బిజెపి పొంది అగ్రస్థానంలో ఉంది గనుక దీనిని మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. సుప్రీం ఆదేశాలను బేఖతరు చేసిన ఎస్.బి.ఐ చ్కెర్మెన్ తక్షణమే రాజీనామాచేయాలి. ఎన్నికల బాండ్ల వ్యవహారం సుప్రీంకోర్టు సుమోటాగా తీసుకోవాలని కోరారు. బిజెపి, మోడీ ప్రభుత్వం అధాని, అంబానీలకు దేశ సంపద కట్టబెట్టడం ద్వారా లక్షల కోట్ల రూపాయలు బిజెపికి ముడుపులు అందుతున్నాయన్నారు. సీపీఎం పార్టీ ఎన్నికల బాండ్లు కొనుగోలు వ్యవహారాన్ని మొదటి నుండి వ్యతిరేకించడమే కాకుండా సిపిఎం అసలు ఈ ఖాతానే తెరవలేదని స్పష్టంచేసారు. ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టడంతో పాటు ఈ విధానాన్ని రద్దుచేసే వరకు సిపిఎం పోరాడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, ఎం.సుబ్బారావు, యు.ఎస్.ఎన్.రాజు నాయకులు కె.కుమారి, చంద్రమౌలి, చలపతి, గణేష్, నర్సింగరావు, రమణ, అప్పారావులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికలలో ఉత్తమమైన అభ్యర్థులకే ఓటెయ్యండి.

గడ్డి నీలం రంగులో కదా ఉండేది?" అని ఒక గాడిద పులిని అడిగింది. దానికి పులి... "నీ మొహం! గడ్డి నీలం రంగులో ఉండడం ఏమిటి?.. ఆకుపచ్చ రంగులో ఉంటుంది" అని పులి జవాబిచ్చింది.. "ఏడ్చావులే! గడ్డి నీలం రంగులోనే ఉంటుంది" అని గాడిద వాదించింది..అలా అలా గాడిదకు పులికి వాగ్వివాదం పెరిగింది. ఎవరి మాట సరైందో తేల్చుకోవడానికి అవి రెండూ అడవికి రాజైన సింహం దగ్గరకు వెళ్లాలని నిశ్చయించుకొన్నాయి. దట్టమైన అడవి మధ్యలో ఒక ఎత్తైన ప్రదేశంలో సింహం హుందాగా కూర్చొని ఉంది.

అక్కడికి చేరుకోగానే పులికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా గాడిద "వన రాజా! వన రాజా!... గడ్డి నీలం రంగులో కదా ఉండేది.. అవునా కాదా? మీరే చెప్పండి " అంది. "అవును! గడ్డి నీలం రంగులోనే ఉంటుంది" అంది సింహం అది విని గాడిద ఇంకా రెచ్చిపోతూ "చూడండి మహారాజా!... అలా అని నేను ఎంత చెప్పినా ఈ పులి ఒప్పుకోవడం లేదు, అలా కాదని నాతో వాదిస్తుంది, దీనికి తగిన శిక్ష పడవలసిందే" అంది.

"అవును, పులికి తప్పకుండా శిక్ష పడవలసిందే... పులిని ఒక సంవత్సరం పాటు జైలులో ఉంచండి!!" అని ఆదేశించింది సింహం. పెల్లుబికిన ఉత్సాహంతో రంకెలేసుకుంటూ అడవంతా పరిగెత్తడం మొదలెట్టింది గాడిద.. పులి నీరసంగా సింహం దగ్గరకు వెళ్ళి " అదేమిటి మహారాజా! గడ్డి ఆకుపచ్చ రంగులో కదా ఉండేది?" అంది. "అవును గడ్డి ఆకుపచ్చ రంగులోనే ఉంటుంది!" అంది సింహం. "మరి నాకెందుకు శిక్ష విధించారు మహారాజా?" అంది పులి. దానికి సింహం "గడ్డి నీలం రంగులో ఉంటుందా? లేక ఆకుపచ్చ రంగులో ఉంటుందా? అనే విషయం గురించి నిన్ను శిక్షించడం జరగలేదు.

బుద్ధిలేని ఒక గాడిదతో వాదించి, మరలా దానికి తీర్పు ఇవ్వమని నా దగ్గరకు వచ్చినందుకు నీకు శిక్ష పడింది.." అంది.

నీతి: 2024 ఎన్నికలలో ఉత్తమమైన అభ్యర్థులకే ఓటెయ్యండి.. గాడిదలతో వాగ్వివాదాలు పెట్టుకోకండి.. లేకపోతే ఐదేళ్ళు శిక్ష పడుతుంది.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# ఐఐపీఈ ఎన్ఎస్ఎస్ సెల్ అధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ పై అవగాహన సదస్సు






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్ఎస్ఎస్ సెల్, ఐఐపిఈ స్పెషల్ క్యాంప్‌లో నాల్గవ రోజు ప్లాస్టిక్ నివారణపై కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన విశాఖ సమాచారం చీఫ్ ఎడిటర్ వీరభద్రరావు ప్లాస్టిక్ ఉపయోగం వలన వచ్చిన అనర్ధాలను మరియు వాటి వలన మన ముందుతరం పిల్లల భవిష్యత్ ఎలా వ్యర్థం అవుతుందో క్లుప్తంగా వివరించారు.

ఎన్ఎస్ఎస్ యొక్క పర్యావరణ సంరక్షణలో చరిత్రాత్మక పరిభాషలను కూడా చూడాలని, విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్ళాలని, పత్రికల ద్వారా ప్రజలలో అవగాహనను పెంచాలని, కరపత్రాలను పంచారు.

ఐఐపీఇ ఎన్ఎస్ఎస్ సెల్ వాలంటీర్లు ప్లాస్టిక్ వినియోగాన్ని వ్యతిరేకించమని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి మరియు మానవాళికి ముప్పు అని గుర్తించమని, 'ప్లాస్టిక్ నిరాకరించండి, భూమిని రక్షించండి' మరియు 'లైఫ్ సైకిల్ కోసం రీసైకిల్' వంటి స్లొగన్లు పలుకుతూ ర్యాలీని నిర్వహించి ప్రజల్లో విజయవంతంగా అవగాహన కల్పించారు.

# దివ్యాంగుల పెన్షన్ పదివేలకు పెంచాలి

## ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన దివ్యాంగులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగులకు ఇస్తున్న 3వేల రూపాయలు పెన్షన్ 10వేలు కు పెంచాలని దివ్యాంగుల సేవా సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద దివ్యాంగుల హక్కుల సేవా సమితి అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు ఒమ్మి రామరాజు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. దివ్యాంగులకు ఎమ్మెల్యే ఎంపీ సీట్లలో అవకాశాలు కల్పించాలని, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని, బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేశారు. అంత్యోదయ కార్డును ప్రతి దివ్యాంగునికి అందజేయాలని, మూడు చక్రాల మోటార్ వాహనాన్ని వయోపరిమితి లేకుండా ప్రతి ఒక్కరికి అందజేయాలని బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలని, దివ్యాంగులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని ఉచిత విద్యుత్ 300 యూనిట్లు ఇవ్వాలని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని తదితరు డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వేటూరి శ్రీనివాస్, గంగరాజు, మెహన్, నర్సింగరావు, తిరుపతి, విజయ్, అమ్ములు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో అభివృద్ధి కార్యక్రమాలు

## న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్వర్యంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు అన్నారు. ఆదివారం డాబా గార్డెన్స్ లో ఉన్న విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోర్టుకు వచ్చే న్యాయవాదులకు, కక్షిదారులకు మెరుగైన సౌకర్యాల అందిచడమే ధ్యేయంగా తమ బాడీ పనిచేసిందని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాను ఎన్నికైన తర్వాత కమిటీ నేతృత్వంలో జిల్లా జడ్జి సహకారంతో కోర్టు పరిసరాల శుభ్రత, పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే రూ 35 కోట్లతో నిర్మించిన నూతన కోర్టు భవన సముదయం ఏర్పాటు చేశామని, చీఫ్ జడ్జి సహాయ సహకారాలతో మంజూరైన 272 ఏసీలలో 230 ఏసీలు అమర్చడం జరిగిందని తెలిపారు. గత అక్టోబర్లో 10 కోర్ట్ ల నూతన భవనాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ దీరేంద్ర సింగ్ ఠాకూర్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరిగిందన్నారు. అంతే గాక మరో రెండు కోట్ల రూపాయల ఫర్నిచర్ రాబోతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రికెట్ టోర్నమెంట్ కూడా తమ కమిటీ హయాంలోనే జరిగిందని, విశాఖ టీం ఆ కప్ ను కైవసం చేస్తుందని తెలిపారు. ఈ ఏడాదిలో సుమారు పది నెలల పాటు లైబ్రరీ సెక్రటరీ సహకారంతో ప్రతి శుక్రవారం జూనియర్, సీనియర్ న్యాయవాదులు, లా కాలేజీ ప్రొఫెసర్ లతో న్యాయ సలహాలు, క్లాస్ లు నిర్వహించడం జరిగిందన్నారు. అంతే గాకుండా ట్రెజరర్ చింతా భాస్కర్ రావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఆడారి అప్పారావుల సహకారం తో గత నాలుగేళ్ళ నుండి ఆడిట్ కాని బార్ అసోసియేషన్ ను ఆడిట్ చేయించామని, ప్రతి మూడు నెలల కోసారి బార్ అసోసియేషన్ లెక్కలు నోటీసు బోర్డులో పెట్టామన్నారు. న్యాయవాదుల వాట్సాప్ గ్రూప్ లలో పెట్టడం జరిగింది అని వెల్లడించారు. అతి త్వరలో పాత కోర్ట్ భవనానికి మరో రెండు లిఫ్ట్ లు రానున్నాయని తెలిపారు. గత 15 రోజులు క్రితం నేషనల్ సెమినార్ ఏర్పాటు చేసామని సుప్రీంకోర్టు జడ్జి వచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. ఏపీ చీఫ్ జస్టిస్ ఈ ఏడాది విశాఖకు రెండు సార్లు విశాఖకు రావడంలో తమ బాడీ రికార్డ్ సృష్టించిందన్నారు. తమ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్ బిల్డింగ్ ఓపెన్ చేయడం జరిగిందని, అదేవిధంగా పారిశుధ్య కార్యక్రమం కమిటీ ద్వారా చేపట్టామన్నారు. రూ.35 కోట్లతో కొత్త బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందన్నారు. బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు అకౌంట్ నుంచి రూ.50 వేలు బార అసోసియేషన్ కి ఇవ్వడం జరిగిందన్నారు. తమకు సహకరించిన కమిటీ, న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బార్ సెక్రెటరీ శ్రీనివాసరావు , ట్రెజరర్ చిగిలిపల్లి భాస్కరరావు, జాయింట్ సెక్రెటరీ ధర్మాల దుర్గాప్రసాద్, లేడీ రిప్రజెంటేటివ్ కే లక్ష్మీ దుర్గ నాగశ్రీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ చవిటిపల్లి బాలరాణి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఈగల పద్మలత, కరకాని వరప్రసాద్, పి శ్రీధర్, మణికంఠ పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం జాయింట్ కలెక్టర్ కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు గురించి మీకు వినతిపత్రాన్ని అందజేయడమైంది

జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటిస్థలం కేటాయింపు వెంటనే జరిగేందుకు వీలైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.జిల్లాలో కమిటీలు ఇప్పటికే జాబితాలను తయారు చేశాయి.ఫిబ్రవరిలో మరోవారం రోజులు దరఖాస్తుకుఅవకాశం కల్పించడం ద్వారా మరికొందరు జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేశారు. తుది జాబితాను తయారు చేయాలని విజ్ఞప్తి చేసాం.. జాబితాలోని జర్నలిస్టులకు ఆయా మండలాల్లో, జిల్లా కేంద్రంలో ఎంతభూమి అవసరమో అంచనాలు తయారుచేసి అందుబాటులో ఉన్న భూమి వివరాలను సేకరించాలని,. భూమి అందుబాటు ఉన్న ప్రాంతాల్లో ధర నిర్ణయం జరిగి జర్నలిస్టులు ఎంతమొత్తం, ఎప్పటిలోగా చెల్లించాలో కమిటీలు నిర్ణయిస్తే అందుకు అనుగుణంగా జర్నలిస్టులు సంసిద్ధులవుతారని పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీనస్థితిలో ఉన్నవారికి కనుక తగినంత సమయం ఇస్తే బాగుంటుందని అభ్యర్థిస్తున్నాము.

మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేసి త్వరితగతిన జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటిస్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని ఇందుమూలంగా మిమ్ములను కోరడమైనది దీనిపై జేసీ స్పందిస్తూ ఆనందపురం, అగనపూడిలలో ఇళ్ల స్థలాలు పరిశీలించామని త్వరలో నిర్ణయం తీసుకొంటామని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి. నారాయణ్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జి. శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు రూప వరప్రసాద్ దేవ్ లు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం మూడవ జోన్ పరిధి స్థానిక జీవీఎంసీ 17వ వార్డ్ శివాజీ పాలెంలో నూతనముగా అభివృద్ధి చేసిన శివాజీ పార్కు ను - నగర మేయర్ గొలగాని వెంకట కుమారి,విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త ఎం.వి.వి సత్యనారాయణ సోమవారం ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. జీవీఎంసీ నిధులు కోటి 153.30 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో నూతనముగా ఆధునికరణ చేసిన పనులను ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా శివాజీ పార్క్ లో ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత వాసులకు కనువిందుగా మారిన యొక్క పార్కు ఈరోజు వాటర్ ఫౌంటెన్ విద్యుత్తు లైటింగ్ ఇరువైపులా ఏర్పాటు చేసినట్లు ఎంపీవీ తెలిపారు. విశాఖ ప్రాంతములే కాకుండా విశాఖ తూర్పు నియోజకవర్గంలో కూడా ఎన్నో పార్కులు ఆధునికరణ చేపట్టామని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. కార్యక్రములో 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు, జేసీఎస్ మండల ఇంచార్జ్ పీలా ప్రేమ్ కిరణ్, నండూరి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో ఉన్న బీజేపీతో టీడీపీ, జనసేన పార్టీలు ఎందుకు పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందో రాష్ట్ర ప్రజలకు ఆరెండుపార్టీల అధ్యక్షులు సమాధానం చెప్పాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ డిమాండ్ చేసారు. విశాఖలో ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేసారు. గత ఎన్నికల్లో ఏపీ కి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా బీజేపీ ఆంధ్రులను మోసం చేసిందని అందుకే ఎన్ డి ఏ నుంచి బయటకు వచ్చి ఒంటరిగా పోటీ చేస్తున్నానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు అదే బీజేపీతో పొత్తులు కోసం ఎందుకు పెట్టుకున్నారో చెప్పాలన్నారు. రాష్ట్రానికి ఇంతవరకు సాయం చేయని బీజేపీ ఇప్పుడు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కేవలం మీ పై ఉన్న కేసులకు భయపడి బీజేపీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. బీజేపీతో జనసేన, టీడీపీ పొత్తు వల్ల ఉమ్మడి విశాఖలో కీలకంగా ఉన్న మూడు పార్లమెంట్ స్థానాలను టీడీపీ వదులుకోవాల్సి వచ్చిందని అయినా పొత్తుకోసం చంద్రబాబు వెంప్రలాడడం చూస్తుంటే సిగ్గేస్తుందన్నారు. ప్రత్యేక హెూదా ఊసే మేనిఫెస్టోలో చంద్రబాబు పెట్టకుండా ఎన్నికలకు ఎలా వెళ్తారని రామకృష్ణ ప్రశ్నించారు. ఇప్పటికీ విశాఖ ఎంపీ ఏ పార్టీకి కేటాయించారో చెప్పలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారని కొయ్య దుయ్యబట్టారు. ప్రత్యేక హెూదాతో పాటు పోలవరం నిర్మాణం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీజేపీకి కేంద్రం లో గెలిచినంత సత్తా ఉంటే టీడీపీ తో ఎందుకు పొత్తుపెట్టుకున్నారని ఆ పార్టీ నేతలు చెప్పాలన్నారు. పొత్తులపేరుతో ప్రజలను మోసం చెయ్యాలని చూస్తున్న బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులను చిత్తు, చిత్తుగా ఓడించాలని యాదవ్ పిలుపునిచ్చారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676